


# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544
తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ గురువారం 10 -07-2025 సంపుటి : 01 సంచిక :211 ఎడిటర్ : పెనుగొండ సతీష్ పేజీలు : 08 వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla



# కేసీఆర్, జగన్ వల్లే తెలంగాణకు తీవ్ర నష్టం

- కృష్ణా జలాల అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్
- తెలంగాణ రైతులకు కేసీఆర్ మరణ శాసనం రాశారు
- దీనిపై ఎర్రవల్లి ఫామ్‌హౌస్ మాక్ అసెంబ్లీకి సిద్ధం

**కేసీఆర్, వైఎస్ జగన్‌ల వల్ల తెలంగాణకు తీరని నష్టం వాటిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు**

మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్, వైఎస్ జగన్‌ల వల్ల తెలంగాణకు తీరని నష్టం వాటిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ తెలంగాణకు కేవలం 299 టీఎంసీలకు మాత్రమే పరిమితం చేశారని, రాయలసీమకు గోదావరి జలాలను తరలించేందుకు జగన్‌కు సలహా ఇచ్చారని ఆయన విమర్శించారు. సీమాంధ్ర పాలకుల కంటే కేసీఆర్ తెలంగాణకు వెయ్యి రెట్లు ద్రోహం చేశారని విమర్శించారు. చర్చకు సిద్ధమని, అవసరమైతే కేసీఆర్ ఫామ్ హౌస్‌కు కూడా వస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.

**తెలంగాణ, ఆకాంక్ష :**
మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్ , వైఎస్ జగన్ వల్లే తెలంగాణ రాష్ట్రానికి ఇవాల్టి రోజు తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ ప్రజంటేషన్ అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమ చేసేందుకు ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్ తాగునీరు జలాలను వేరు చేయాల్సి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం సక్రమంగా ఉండుంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమన్నారు. ఉమ్మడి

మిగతాది 2 లో...

# రైతులకు ఫుల్ హ్యాపీ

**రేవంత్‌రెడ్డి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి**

- రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించిన రేవంత్ రెడ్డి
- యూరియా కొరత లేకుండా చూడాలని కేంద్రానికి వినతి
- సరఫరాపై అధికారులకు కేంద్ర మంత్రి నడ్డా కీలక ఆదేశం
- సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ, ఆకాంక్ష :**
తెలంగాణలో యూరియా కొరత లేకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగా స్పందించింది. కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కలిసి యూరియా

మిగతాది 2 లో...

# ఎమ్మెల్యే రాజాసింగ్‌పై బీజేపీ నేత మాధవీ లత సెటైర్లు!

**రాజాసింగ్ ఎందుకు పార్టీ వీడారో ఆయనకే తెలియదు**

**గత ఎన్నికల్లో తమ్ముడు రాజా కంటే నాకే ఎక్కువ ఓట్లు వచ్చాయి**

**బీజేపీ మహిళా నేత మాధవీ లత**

**తెలంగాణ, ఆకాంక్ష :**
గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై బీజేపీ నేత మాధవీ లత విమర్శలు గుప్పించారు. రాజాసింగ్ బీజేపీని ఎందుకు వీడారో ఆయనకే తెలియాలన్నారు. గతంలో తనపై రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో, ఫాతిమా కాలేజీ విషయంలో ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అవకాశం ఇస్తే పోటీ చేస్తానని ఆమె స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో రాజాసింగ్ కంటే తనకే

మిగతాది 2 లో...



# హైదరాబాద్‌లో కల్తీ కల్లు కలకలం

**15 మందికి అస్వస్థత, ఇద్దరు మృతి..!**

- హైదరాబాద్‌లో కల్తీ కల్లు కలకలం
- 15 మందికి తీవ్ర అస్వస్థత
- వారిలో ఇద్దరు మృతి..!
- హైదరాబాద్‌లో కల్తీ కల్లు కలకలం



**తెలంగాణ, ఆకాంక్ష :**
హైదరాబాద్ కూకట్‌పల్లిలో కల్తీ కల్లు కలకలం రేపింది. కలుషితమైన కల్లు తాగి 15 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు, వారిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. ఈ ఘటనపై అబ్కారీ అధికారులు వెంటనే స్పందించి మూడు కల్లు దుకాణాలను సీజ్ చేశారు. బాధితులకు మూత్రపిండాల సమస్యలు తలెత్తడంతో నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ పరిస్థితిని సమీక్షించి, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హైదర్‌నగర్‌లో కల్తీ కల్లు కలకలం రేపింది. కల్తీ కల్లు తాగి 15 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధితుల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. ఈ ఘటనపై అప్రమత్తమైన అబ్కారీ అధికారులు

మిగతాది 2 లో...

# ఒవైసీ కాలేజీని కూల్చివేయకపోవడంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందన

- పాతబస్తీ సూరం చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఒవైసీ ఫాతిమా కాలేజీ
- 10 వేల మందికి పైగా పేద ముస్లిం యువతులు చదువుకుంటున్నారన్న రంగనాథ్
- మానవతా దృక్పథంతో కూల్చివేత చర్యలను నిలిపివేశామని వెల్లడి

**తెలంగాణ, ఆకాంక్ష :**
పాతబస్తీలోని సూరం చెరువు పరిరక్షిత ప్రాంతంలో (ఎఫ్‌టీఎల్) ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నిర్మించిన ఫాతిమా కాలేజీ కూల్చివేతకు సంబంధించి వెల్లువెత్తుతున్న విమర్శలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. సామాన్యుల నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు, ఒవైసీ కాలేజీ విషయంలో ఎందుకు మినహాయింపు ఇస్తున్నారని వస్తున్న ప్రశ్నలకు ఆయన వివరణ ఇచ్చారు. ఈ విషయంపై ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ... "ఫాతిమా కాలేజీని ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించినందున గత ఏడాది సెప్టెంబర్‌లోనే కూల్చివేసేందుకు ప్రయత్నించాం. అయితే, ఆ కాలేజీలో 10,000 మందికి పైగా పేద ముస్లిం బాలికలు, యువతులు కేజీ నుంచి పీజీ వరకు ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా విద్యనభ్యసిస్తున్నారని మా దృష్టికి వచ్చింది" అని తెలిపారు. పేద ముస్లిం మహిళల అభ్యున్నతికి ఈ విద్యాసంస్థ ఎంతో దోహదపడుతోందని ఆయన అన్నారు.



మిగతాది 2 లో...

# 20,000 సైకిళ్ల పంపిణీ!

**కేంద్ర ప్రభుత్వం మోదీ గిఫ్ట్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించింది**

**పాఠశాలల విద్యార్థులకు సైకిళ్లు, మోదీ కిట్లు పంపిణీ**

**తెలంగాణ, ఆకాంక్ష :**
కరీంనగర్‌లో కేంద్ర ప్రభుత్వం మోదీ గిఫ్ట్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించింది. 'లక్ష్యమొకటే %-% విద్య అభివృద్ధి' నినాదంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్లు, మోదీ కిట్లు పంపిణీ చేస్తున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మొదటి దశలో 20,000 సైకిళ్లు పంపిణీ చేశారు. మొదటి

మిగతాది 2 లో...



# కేంద్ర ప్రభుత్వం ఇప్పుడేం చెబుతుంది

- గుజరాత్‌లో కుప్పకూలిన గంభీర వంతెన
- ప్రమాదంలో పది మందికి పైగా మృతి
- ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేదన్న కవిత

**తెలంగాణ, ఆకాంక్ష :**
గుజరాత్‌లో మరో వంతెన కూలిన ఘటనపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ప్రమాదాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ గొప్పగా చెప్పుకునే 'గుజరాత్ మోడల్', 'డబుల్ ఇంజన్ సర్కార్' పనితీరు ఇదేనా అంటూ ఘాటు విమర్శలు చేశారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లోనే వంతెనలు ఎందుకు కూలుతున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ

మిగతాది 2 లో...



## ఎమ్మెల్యే రాజాసింగ్‌పై బీజేపీ నేత మాధవీ లత సెటైర్లు!

ఎక్కువ ఓట్లు వచ్చాయని ఆమె గుర్తు చేశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై బీజేపీ నేత మాధవీ లత వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గతంలో తనపై సెటైర్లు వేసిన విషయాన్ని గుర్తు చేస్తూ.. బీజేపీని రాజాసింగ్ ఎందుకు వీడి వెళ్లిపోయారో ఆయనకే తెలియదన్నారు. గత ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా తనకు అధిష్టానం అవకాశం ఇస్తే.. పార్టీలో మగాళ్లు లేరా అని రాజాసింగ్ అప్పట్లో ప్రశ్నించారని, అయినా కూడా ఆయన తన తమ్ముడేనని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కాలేజీల వ్యవహారంలో హైడ్రా అనుసరిస్తున్న వైఖరిని ఆమె తప్పుబట్టారు. పేద ప్రజల ఇళ్లు కూలుస్తున్న హైడ్రా.. ఫాతితమా కాలేజీ విషయంలో ఎందుకు భయపడుతుందో చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఎంఐఎం నేతలు ఇచ్చే డబ్బు మూటలతో ఈ ప్రభుత్వం నోరు కట్టేసుకుందంటూ ఆరోపించారు. తన పార్లమెంట్ పరిధిలోని వేలాది మంది ప్రజలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎవరనేది అధిష్టానం ఇష్టమని, తనకు అవకాశం ఇస్తే బరిలో ఉంటానని మాధవీ లత స్పష్టం చేశారు. ఇక మొన్నటి ఎన్నికల్లో రాజాసింగ్ కంటే తనకే ఎక్కువ ఓట్లు వచ్చాయని ఆమె గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవ అనారోగ్యంతో మరణించారు. దాంతో ఆ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం కావడంతో.. ఆ స్థానాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని బీజేపీ ఎదురుచూస్తోంది. మాధవీలతను ఆ స్థానానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా కూడా ప్రకటించనున్నట్లు ఇటీవల వార్తలు వస్తున్నాయి.

## 20,000 సైకిళ్ల పంపిణీ!

తరగతి నుంచి ఆరో తరగతి వరకు విద్యార్థులకు మోదీ కిట్లు అందజేస్తున్నారు. ఈ చర్య విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచుతుందని అధికారులు తెలిపారు. కరీంనగర్‌లో కేంద్ర ప్రభుత్వం తరఫున మోదీ గిఫ్ట్ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. "లక్ష్యమొకటే %-% విద్య అభివృద్ధి" అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్లు, మోదీ కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ఆయన తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తొలి దశలో జిల్లా వ్యాప్తంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేశారు.. ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి తరగతి నుంచి ఆరో తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థికి ఈ మోదీ కిట్లను అందజేస్తున్నారు. ఈ కిట్లలో స్కూల్ బ్యాగ్, వాటర్ బాటిల్, నోట్‌బుక్స్ సహా విద్యకు అవసరమైన అన్ని వస్తువులు ఉన్నాయి. అవకాశం ఉన్నంత కాలం ప్రతి ఏడాది ఇదే విధంగా సైకిళ్ల పంపిణీ కొనసాగుతోందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు స్కూల్‌కు వచ్చేందుకు మరింత వీలవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంతటితో ఆగదని, కరీంనగర్‌లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మోదీ కిట్స్ పంపిణీ చేస్తామని తెలిపారు. సైకిళ్ల కార్యక్రమం పూర్తయిన తర్వాత మోదీ కిట్స్ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే ఎన్ని లక్షల మంది ఉన్నా వాళ్లందరికీ మోదీ కిట్స్ అందజేస్తామని ఆయన తెలిపారు. వీలైనంత త్వరగా ఈ కిట్లు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడమే తన ధ్యేయమని బండి సంజయ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు దేనికీ భయపడకూడదని, వాళ్లకి అన్ని అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

## రైతులకు ఫుల్ హ్యాపీ

సరఫరా చేయాలని కోరగా, ఆయన వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సూచిస్తూ, ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలని రేవంత్ రెడ్డికి నడ్డా సూచించారు. రైతులందరికీ ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. తెలంగాణ రైతాంగానికి సంబంధించిన విషయంలో ముఖ్యమంత్రి రేవంతరెడ్డి విజ్ఞప్తిపై కేంద్రం సానుకూలంగా స్పందించింది. రెండు రోజుల కిందట ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి జేపీ నడ్డా ను కలిసి ఖరీఫ్ సీజన్‌లో యూరియా కొరత లేకుండా చూడాలని కోరారు. తెలంగాణకు సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జేపీ నడ్డా, తెలంగాణ రైతులకు అవసరమైన యూరియాను అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణలో యూరియా ఎరువులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగినంత యూరియా సరఫరా చేయాలన్నియన కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నామని కేంద్ర మంత్రి జేపీ నడ్డా చెప్పారు. తెలంగాణ రైతుల డిమాండ్‌ను నెరవేర్చేందుకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ఢిల్లీలో మీడియాతో జేపీ నడ్డా మాట్లాడుతూ... రసాయన ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల భూ సారం తగ్గిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీని గురించి తెలంగాణ ముఖ్యమంత్రికి సూచించినట్లు తెలిపారు. 2023-24 రబీ సీజన్‌తో పోలిస్తే 2024-25లో 21 శాతం యూరియా అమ్మకాలు పెరిగాయని ఆయన వెల్లడించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 12.4 శాతం వినియోగం పెరిగిందని చెప్పారు. యూరియాను వ్యవసాయేతర అవసరాలకు వాడకుండా చూడాలని నడ్డా సూచించారు. ప్రత్యామ్నాయ ఎరువులు వినియోగం, సేంద్రీయ వ్యవసాయం ద్వారా రసాయన ఎరువుల వాడకం బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తగ్గించవచ్చని అన్నారు. దీనికోసం  పథకం గురించి తెలంగాణ అధికారులకు వివరించారు. ఈ విషయాన్ని కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రంజిత్ కుమార్ మిశ్రా తెలియజేశారు. రాష్ట్రంలోని జిల్లాల మధ్య ఎరువుల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను జేపీ నడ్డా ఆదేశించారు. రైతులందరికీ ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## కేంద్ర ప్రభుత్వం ఇప్పుడేం చెబుతుంది

ఘటనతో బీజేపీ డబుల్ ఇంజన్ మోడల్ మరోసారి బయటపడిందని ఆయన అన్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న ఇలాంటి నిర్లక్ష్యంపై బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారుల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) లేదా ఇతర ఏజెన్సీలతో ఈ ఘటనపై విచారణ జరిపించాలని కోరారు. ఇదే అంశంపై ఎమ్మెల్సీ కవిత కూడా స్పందిస్తూ, డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందని విమర్శించారు. "మొన్న మోర్బీ వంతెన కూలి వందల మంది చనిపోయిన ఘటన మరువక ముందే, ఇప్పుడు గంభీర వంతెన కూలి పది మంది మృతి చెందడం బాధాకరం. బీజేపీయేతర రాష్ట్రాల్లో చిన్న సంఘటన జరిగితే రాద్ధాంతం చేసే కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఏం సమాధానం చెప్తుంది?" అని కవిత ప్రశ్నించారు. గుజరాత్‌లోని వడోదర జిల్లాలో మహిసాగర్ నదిపై ఉన్న గంభీర వంతెన మంగళవారం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో పలు వాహనాలు నదిలో పడిపోగా, సుమారు పది మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

### ఒవైసీ కాలేజీని కూల్చివేయకపోవడంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందన

ఒక సామాజిక ప్రయోజనం కోసం నడుస్తున్న సంస్థ కావడంతోనే మానవతా దృక్పథంతో ఆలోచించి కూల్చివేత చర్యలను నిలిపివేశామని రంగనాథ్ వివరించారు. అయితే, ఇతర ఎంఐఎం నేతల అక్రమ నిర్మాణాల విషయంలో కఠినంగానే వ్యవహరించామని ఆయన స్పష్టం చేశారు. "ఇప్పటికే ఎంఐఎం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కబ్జా చేసిన అనేక భారీ నిర్మాణాలను కూల్చివేశాం. సుమారు రూ.1000 కోట్ల విలువైన ఆస్తులను మజ్లిస్ నాయకుల నుంచి స్వాధీనం చేసుకున్నాం. చాంద్రాయణగుట్టలో ఓ ఎంఐఎం కార్పొరేటర్ స్థలాన్ని కూడా రికవరీ చేశాం" అని ఆయన గుర్తుచేశారు. కేవలం సామాజిక కారణాలతోనే ఫాతిమా కాలేజీపై చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నామని, దీన్ని బలహీనతగా చూడవద్దని ఏవీ రంగనాథ్ పరోక్షంగా ప్రస్తావించారు.

# కేసీఆర్, జగన్ వల్లే తెలంగాణకు తీవ్ర నష్టం

రాష్ట్రంలోని సీమాంధ్ర పాలకుల కంటే కేసీఆర్ వెయ్యి రెట్లు ద్రోహం చేశారని విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని కేసీఆర్ సంతకం చేశారని.. బేసిన్లు లేవు, భేషజాలు లేవంటూనే గోదావరి నీళ్లు కూడా రాయలసీమకు తరలించుకోండని జగన్‌కు సలహా ఇచ్చారంటూ సీఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. అసలు రాయలసీమను రతనాల సీమ చేస్తానని ప్రకటించేందుకు కేసీఆర్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలోని కృష్ణా పరివాహక ప్రాంతంలో రైతులకు కేసీఆర్ మరణ శాసనం చేశారంటూ ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలోనే కృష్ణా,



గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందంటూ విమర్శించారు. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ చేసిన నేరానికి వెయ్యి కొరడా దెబ్బలు కొట్టాలంటూ రేవంత్ రెడ్డి ఘాటు



వ్యాఖ్యలు చేశారు. గతంలో ఏపీ పది టీఎంసీలతో ప్రాజెక్టులు చేపడితే పాలమూరు - రంగారెడ్డి సామర్థ్యాన్ని ఒక టీఎంసీ తగ్గించారని విమర్శించారు. కృష్ణా జలాలను దారి దోపిడీ చేసే అవకాశం ఏపీకి ఆయనే ఇచ్చారన్నారు. కేసీఆర్ పాలనలో నిర్ణయాలు, తమ పాలనలో నిర్ణయాలపై చర్చకు సిద్ధం అంటూ సవాలు విసిరారు. కేసీఆర్ ఆరోగ్యం సహకరించకపోతే ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లోనే చర్చ పెడదాం అంటూ రేవంత్ రెడ్డి అన్నారు. మాక్ అసెంబ్లీ నిర్వహిద్దామని.. తనకేమీ భేషజాలు లేవంటే చెప్పేశారు. కేసీఆర్ తనకంటే చాలా సీనియర్ అని.. ఫామ్ హౌస్‌కి తాను కూడా రావాలంటే వెళ్లి చర్చలో పాల్గొంటానన్నారు. మంత్రుల బృందాన్ని కూడా నేరుగా అక్కడికే పంపించి.. కేసీఆర్‌కు ఇబ్బంది లేకుండా అక్కడే చర్చిస్తామని సీఎం అన్నారు.

# హైదరాబాద్‌లో కల్తీ కల్లు కలకలం

తక్షణమే రంగంలోకి దిగి పలు కల్లు దుకాణాలను సీజ్ చేశారు. ఆదివారం (జూలై 6) ఉదయం స్థానికంగా కల్లు తాగిన 15 మందిలో అదే రోజు ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించలేదు. అయితే మరుసటి రోజు ఉదయం నుంచి వారిలో ఒక్కొక్కరిగా అనారోగ్య సమస్యలు బయటపడ్డాయి. బీపీ పడిపోవడం, తీవ్రమైన వాంతులు, విరేచనాలు, కొందరిలో స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలతో తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు వారిని హుటాహుటిన హైదర్‌గూడలోని రాందేవ్‌రావ్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వెల్లడించిన వివరాల ప్రకారం.. బాధితులకు ఆదివారం నుంచి మూత్రపిండాల పనితీరు సరిగా లేదు. దీనివల్ల కిడ్నీలపై తీవ్ర ప్రభావం పడి, రక్తంలో క్రియాటినైన్ స్థాయులు ప్రమాదకరంగా పెరిగాయి. మెరుగైన చికిత్స, డయాలసిస్ నిర్వహణ కోసం వారందరినీ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. మృతుల వివరాల తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మేడ్చల్ జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ ఉమ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మరోవైపు, ఈ కల్తీ కల్లు వ్యవహారం వెలుగులోకి రావడంతో అబ్కారీ అధికారులు వేగంగా స్పందించారు. హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, శంషీగూడలోని మూడు కల్లు దుకాణాలను సీజ్ చేశారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, మరికొందరు వేర్వేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు అనుమానిస్తున్నారు. కల్తీ కల్లు మూలాలను గుర్తించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ ఘటనపై ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. కాగా, ఈ ఘటనపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఆరా తీశారు. ప్రస్తుతం నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన నిమ్స్ డైరెక్టర్ బీరమ్మను ఆదేశించారు. ఇక ఈ ఘటనపై రాజకీయ రంగు పులుముకుంది. ఈ కల్లు కాంపౌండ్ ఒక కాంగ్రెస్ నాయకుడిదే అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. శేరిలింగంపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడే దీనిని నడుపుతున్నారని ఆయన వెల్లడించారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సంఘటన కల్తీ కల్లు వ్యాపారంపై తీవ్రమైన చర్చకు దారితీసింది, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

# ఉప్పల్ స్టేడియానికి కొత్త కష్టం

## భవిష్యత్తులో మ్యాచ్‌ల నిర్వహణ సాధ్యమేనా..?

- ఉప్పల్ స్టేడియానికి కొత్త కష్టం
- స్టేడియం పార్కింగ్ స్థలంలో నిర్మాణాలు
- భవిష్యత్తులో మ్యాచ్‌ల నిర్వహణ సాధ్యమేనా..?
- ఉప్పల్ క్రికెట్ స్టేడియం



హైదరాబాద్ : హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం భవిష్యత్తు ప్రమాదంలో పడింది. స్టేడియం చుట్టూ ఉన్న కీలకమైన పార్కింగ్, ప్రవేశ మార్గాలు బిల్డ్ బ్రిక్స్ అనే ప్రైవేట్ సంస్థ చేతికి వెళ్లాయి. ఈ సంస్థ ఆ ఖాళీ స్థలంలో ప్రహరీ గోడలు నిర్మిస్తూ.. ఐదు గేట్లను మూసివేస్తోంది. ఈ పరిస్థితితో మ్యాచ్‌ల నిర్వహణ కష్టతరమై, స్టేడియం ఖ్యాతికి భంగం వాటిల్లే ప్రమాదం ఉందని క్రికెట్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ (ఉప్పల్ స్టేడియం) క్రికెట్ స్టేడియం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. స్టేడియం చుట్టూ ఉన్న కీలకమైన స్థలం, పార్కింగ్ ప్రాంతాలు, కొన్ని ప్రవేశ మార్గాలు ఒక ప్రైవేట్ కార్పొరేట్ సంస్థ చేతికి వెళ్లడంతో స్టేడియంలో భవిష్యత్తులో అంతర్జాతీయ మ్యాచ్‌ల నిర్వహణ సాధ్యమేనా? అనే సందేహాలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ఆ సంస్థ కొనుగోలు చేసిన స్థలంలో స్టేడియం గేట్లను మూస్తూ ప్రీకాస్ట్ గోడలతో ప్రహరీ నిర్మాణం చేపట్టడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉప్పల్ పారిశ్రామిక వాడ కోసం కేటాయించిన 500 ఎకరాల భూమితో ఈ వివాదం ముడిపడి ఉంది. ఇందులో పెంగ్విన్ టెక్స్‌టైల్స్ అనే కంపెనీకి 46 ఎకరాలు దక్కాయి. ఆ కంపెనీ మూతపడిన తర్వాత అప్పుల కారణంగా ఆ భూమిని బ్యాంకు స్వాధీనం చేసుకుని వేలం వేసింది. అప్పటికే ఆ 46 ఎకరాల్లో 16 ఎకరాలను ఏపీఐఐసీ (%ూ××జ%) ఉప్పల్ క్రికెట్ స్టేడియానికి కేటాయించింది. మిగిలిన 30 ఎకరాలను 2019లో జరిగిన వేలంలో బిల్డ్ బ్రిక్స్ అనే సంస్థ కొనుగోలు చేసింది. అయితే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (%ఎజూ%) 23.5 ఎకరాల స్థలంలో స్టేడియం నిర్మించినట్లు చెబుతోంది. %ఎజూ% అదనంగా ఆక్రమించుకున్న స్థలంలో కొంత భాగాన్ని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిందని టీఎస్ఐఐసీ (%ూ××జ%) అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 22.5 ఎకరాల స్థలాన్ని సొంతం చేసుకున్న బిల్డ్ బ్రిక్స్ సంస్థ, తమ ఆస్తిని రక్షించుకునే క్రమంలో స్టేడియం గేట్లను దారిని మూస్తూ ప్రహరీ గోడను నిర్మిస్తోంది. ఉప్పల్ స్టేడియం చుట్టూ ఉన్న 11 గేట్లలో సుమారు ఐదు గేట్లను మూస్తూ ఈ నిర్మాణం జరుగుతోంది. ఇప్పటివరకు క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్నప్పుడు ప్రేక్షకుల కార్లు, బైకులు పార్కు చేస్తున్న స్థలాన్ని కూడా సదరు కంపెనీ స్వాధీనం చేసుకోవడంతో దేశంలో అత్యంత సౌకర్యవంతమైన స్టేడియాల్లో ఒకటిగా పేరుగాంచిన ఉప్పల్ క్రికెట్ స్టేడియం ఇకపై ఇరుకుగా మారే ప్రమాదం ఉంది. టీఎస్ఐఐసీ ఉప్పల్ కమిషనర్ ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. బిల్డ్ బ్రిక్స్ సంస్థ ప్రహరీ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. పూర్తిస్థాయిలో గోడ నిర్మించి, పార్కింగ్ స్థలాన్ని మూసివేస్తే ఉప్పల్ స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించడం కష్టతరంగా మారనుంది. ఇప్పటికే మ్యాచ్‌ల సమయంలో ఉప్పల్ రోడ్లన్నీ అక్రమ పార్కింగ్‌తో నిండిపోతుండగా.. భవిష్యత్తులో ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని అంచనా. క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం.. స్టేడియం ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాన్ని రక్షించే విషయంలో తక్షణమే చొరవ తీసుకోవాలని క్రీడాభిమానులు, క్రికెట్ వర్గాలు కోరుతున్నాయి. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (%ఎజూ%) ఇప్పటివరకు ఈ విషయంపై బహిరంగంగా స్పందించకపోవడం గమనార్హం. ఈ వివాదం త్వరగా పరిష్కారమై ఉప్పల్ స్టేడియం తన ఖ్యాతిని నిలుపుకోవాలని క్రీడాప్రేమికులు ఆశిస్తున్నారు.





# సింగరేణి బొగ్గు గనుల్లో ఒక్కరోజు సమ్మె ప్రభావం...

## నిర్మానుష్యంగా మారిన గనులు

**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన ఒక్కరోజు సమ్మెకి రామగుండం సింగరేణి సంస్థలో విశేష స్పందన లభించింది. మంగళవారం జరిగిన ఈ టోకెన్ సమ్మెలో రామగుండం సింగరేణి పరిధిలోని సుమారు 18,000 మంది కార్మికులు విధులకు హాజరు కాలేదు. ఫలితంగా బొగ్గు గనులు నిర్మానుష్యంగా మారాయి.రామగుండం ప్రాంతంలో ఐదు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులు, ఐదు భూగర్భ గనులు ఉన్నాయి. ఈ గనులన్నింటిలో పని నిలిచిపోవడంతో ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. బిఎంఎస్ యూనియన్ మినహా మిగిలిన జాతీయ కార్మిక సంఘాలు అన్నీ సమ్మెలో పాల్గొని బొగ్గు గనుల వద్ద ఆందోళనలు చేపట్టాయి. కార్మికులు కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని తమ డిమాండ్లను బలంగా వినిపించారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని, సంఘటిత, అసంఘటిత కార్మికులకు నెలసరి రూ. 26,000 వేతనాలు ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఈ ఒక్కరోజు సమ్మె కారణంగా సింగరేణి సంస్థకు సుమారు రూ.70 కోట్లు నష్టం వాటిల్లినట్లు, అలాగే కార్మికులు సుమారు రూ.13 కోట్ల వేతనాన్ని కోల్పోయే అవకాశం ఉందని యాజమాన్యం అంచనా వేసింది. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొస్తున్న శ్రమ చట్టాలు కార్మిక హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని, అలాంటి చర్యలను తాము ఊరుకోబోమని కార్మిక నాయకులు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలన నడుస్తోంది

## మంత్రి జి.వివేక్ వెంకటస్వామి...



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ఐకాంగ్రెస్ పార్టీ మంత్రులతో ప్రజలు నేరుగా కలిసి సమస్య చెప్పుకునే అవకాశం ఉండటం చాలా బాగుందని మంత్రి జి.వివేక్ వెంకటస్వామి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజంగా ప్రజాపాలన నడుస్తోందని అన్నారు. గాంధీభవన్ లో ఆయన మీడియా తో మాట్లాడుతూ..మంత్రులతో ముఖాముఖి చాలా మంచి కార్యక్రమం అని తెలియజేశారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా ప్రజాస్వామ్య పాలన నడుస్తోందని, జిల్లాల్లో కూడా కలెక్టర్లు ప్రజాపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గ్యారంటీల అమలును పరిశీలించడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం అని వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# శ్రీ స్వామివారికి ఇచ్చిన మొక్కును తీర్చుకుంటున్న ఈవో ఎస్ వెంకట్రావు...

## ప్రతినెల తన నెలసరి వేతనం నుంచి లక్ష రూపాయల జమ



**యాదగిరిగుట్ట(ఆకాంక్ష న్యూస్) :** సర్వీసులో ఉన్నంతకాలం ప్రతినెల తన నెలసరి వేతనం నుంచి లక్ష రూపాయల చొప్పున శ్రీ స్వామివారి శాశ్వత నిత్య ప్రసాద వితరణ పథకానికి అందిస్తానని ప్రకటించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎస్ వెంకట్రావు తన మాటను నిలబెట్టుకున్నారు. గతంలో కూడా ఈ పథకానికి తన మూడు లక్షల రూపాయల విరాళం అందజేసి ఉన్నారు. తాజాగా జూలై మాసం వేతనం నుండి కూడా లక్ష రూపాయలు దేవస్థానానికి అందజేశారు. యాదగిరిగుట్టలో శ్రీ స్వామివారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తులకు శనివారం లడ్డు ప్రసాదం, మిగతా 6 రోజులలో పులిహోర ప్రసాదం నిరంతరాయంగా పంపిణీ చేయాలని ఆయన నిర్ణయించి, స్వయంగా ప్రారంభించారు కూడా. దాతలు తమకు నచ్చిన రోజులలో, నచ్చిన తిథిలలో లేదా ప్రతినిత్యం వారి వారి పేరున ప్రసాద వితరణకు విరాళాలు సమర్పించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా ఈవో వెంకట్రావు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణకు ఎరువుల కొరత తీరుస్తాం

## సీఎం రేవంత్ రెడ్డి వినతికి స్పందించిన కేంద్రం



**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణ రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని విధాలా సహకారం అందిస్తామని కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.మంగళవారం ఢిల్లీలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్రానికి సరిపడా యూరియా, ఎరువులు సరఫరా చేయాలని కోరారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూలై, ఆగస్టు నెలల్లో యూరియాను నిరాటంకంగా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తి పై స్పందించిన కేంద్ర మంత్రి నడ్డా రైతుల అవసరాలను తీర్చడానికి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణకు అవసరమైన మేరకు సరఫరా ఉండేలా చూసుకోవాలని ఎరువుల శాఖ అధికారులను ఆదేశించారు. యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సమానంగా ఎరువులు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కోరారు.ఇదే సమయంలో తెలంగాణలో యూరియా వినియోగం పెరుగుతుండటంపై కేంద్ర మంత్రి నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2023-24 యాసంగి తో పోలిస్తే 2024-25 యాసంగి లో యూరియా అమ్మకాలు 21% అధికమయ్యాయని అన్నారు.రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కేంద్రం ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని ప్రస్తావించారు.

# 1 కోటి 37 లక్షల రూపాయల నిధులతో పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

- ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం..
- గత పాలకులు ఇల్లు రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు..
- పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం ద్వారా నిరుపేద చిన్నారులకు మెరుగైన వైద్యం..
- ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశాల వారిగా అమలు చేస్తాం..
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు...




**పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి మండలం చీకురాయి, బోజన్నపేట, హనుమంతునిపేట గ్రామాల్లో బుధవారం సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మహిళా శక్తి టైలరింగ్ సెంటర్ భవనం శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన తదుపరి పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పట్టాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. అనంతరం హనుమంతునిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం కోసం కృషి చేస్తున్నామని అలాగే సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణలు చెప్పట్టడం జరుగుతుందాని గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌళిక వసతులు కలిపించే విధంగా ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు..తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూశారు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందాని అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు.మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో నూతనంగా ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 100 మంది చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరిగిందని కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వం ఆసుపత్రి లో అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించడంతో సీడ్ కంపెనీలు వరి విత్తనాలు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఆ పంట రైతు చేతికొచ్చే వరకు సీడ్ కంపెనీలే ఖర్చులు భరిస్తున్నాయని అంతేకాకుండా గత సంవత్సరము కంటే రెండు వేల రూపాయలు కంపెనీలు పెంచడంతో రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు లాభం వస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సన్న వడ్లకు బోనస్ పెంచడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు లాభాలు చేయక తప్పదం లేదు అన్నారు. ఈ వేసంగిలో గుంట ఎండకుండా సాగునీరు అందించడం జరిగిందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈ,మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ జడ్పీటీసీ బండారి రామూర్తి, మాజీ ఎంపీపీ సందనవేణి రాజేందర్, మార్కెట్ వైస్ చైర్మన్ కుర్ర మల్ల రెడ్డి,మాజీ కౌన్సిలర్లు నుగ్గిళ్ల మల్లన్న,భూతగడ్డ సంపత్, కదర్ల శ్రీనివాస్, కలవేణి మహేందర్, అర్కూరి సంతోష్,ముత్యాలు నరేష్, కరెంగ్గా రమేష్,అంజన్ రావు, తిరుపతి రావు, గుజ్జుల కుమార్, తిరుపతి గౌడ్, శ్రీనివాస్, కుమార్, సదయ్య, రమేష్, లింగరావు, సుధాకర్ రావు, ఓదెల శ్రీనివాస్, సందీప్, మనోజ్, సంపత్ రావు, సుధాకర్ రావు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...





# భువనగిరి డే కేర్ సెంటర్ సీనియర్ సిటిజెన్లకే

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీ
- కొలనుపాక లో వయోజన భవన నిర్మాణానికి సహకారం
- వృద్ధుల సంక్షేమంపై పాఠ్యాంశం

**యాదగిరిగుట్ట(ఆకాంక్ష న్యూస్) :** ఆలేరు నియోజకవర్గంలో వయోజనుల సంక్షేమం అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తానని ,అండగా ఉంటానని స్థానిక ఆలేరు శాసన సభ్యులు ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. బుధవారం జిల్లా కేంద్రమైన భువనగిరిలో టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి నరసింహారావు అధ్యక్షతన 14వ ప్రపంచ వయోధికుల వేధింపులపై నివారణ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐలయ్య ప్రసంగించారు.టాస్కా విజ్ఞప్తి కి స్పందిస్తూ జిల్లాకు మంజూరైన డే కేర్ సెంటర్ ను సీనియర్ సిటిజెన్ల జిల్లా శాఖకు అప్పగించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరుతామన్నారు. గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో 40 రద్దుకు సంబంధించి వచ్చే శాసనసభ సమావేశంలో చర్చిస్తామన్నారు. కొలనుపాక గ్రామంలో వయోవృద్ధుల భవన నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. వయో వృద్ధుల సంక్షేమాన్ని పాఠ్యాంశంగా చేయడం ద్వారా విద్యార్థులకు అవగాహన కలుగుతుందని అందుకు కృషి చేస్తానని బీర్ల ఐలయ్య అన్నారు. ఈ సదస్సులో ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ పిల్లలు తమ తల్లిదండ్రులను పోషించే విధంగా స్ఫూర్తిని కలిగించాలన్నారు, జిల్లా జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి,టాస్కా జిల్లా అధ్యక్షుడు పూర్ణచంద్రరాజు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు నరసయ్య, జిల్లా పరిశీలకులు కే మోహన్ రావు ,ఉపాధ్యక్షుడు సాదినేని దశరథ ,జిల్లా జాయింట్ సెక్రెటరీ బండారు బిక్షపతి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కరిపే నర్సింగరావు, కూచిపూడి సత్యనారాయణ రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు జిల్లా టాస్కా ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట వెంకటేశం, భువనగిరి మండలం నుండి పసల రోమన్ ,ఆరోగ్యయ, మోత్కూరు మండల టాస్కా అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ముడుంబై జయమోహనాచార్య, అవిలిమల్లు , చౌటుప్పల్ నుండి కానుగు వెంకటయ్య గోశిక లక్ష్మయ్య ,యాదగిరిగుట్ట మండలం నుండి డాక్టర్ రాగి సహదేవు ,పులుగం చక్రపాణి ,నూకల సుధాకర్ రెడ్డి ,మల్లేష్ గౌడ్, వెలిశాల బ్రహ్మాచారి, ఎరుకల స్వామి గౌడ్ ,గౌడ యాదగిరి, టీచర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వయోధికులపై వేధింపులు నివారణ పరిష్కార మార్గాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలలో గెలుపొందిన ఉత్తమ విద్యార్థులకు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఐలయ్య తో పాటు భువనగిరి ఆర్డిఓ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.



# తెలంగాణ ఉద్యమ కార్యకర్తలకు నెలవారీ ?25,000/- పెన్షన్ మంజూరు చేయాలి

**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి 250 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం విజ్ఞప్తి చేసింది.ఈ మేరకు ఉద్యమకారుల సంఘం చైర్మన్ శ్రీ బండి రమేష్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ప్రతినిధి బృందం, %శ్రీ%ప్రజా పాలనలో బాగంగా బుదవారం గాంధి భవన్ లో మంత్రి వివేక్ కు తెలంగాణ ఉద్యమకారుల సంఘం వినతి పత్రం వినతి పత్రం సమర్పించింది.1. అర్హత ఉన్న ప్రతి పాల్గొనేవారికి 250 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయింపు.2. తెలంగాణ ఉద్యమ కార్యకర్తలకు నెలవారీ ?25,000/- పెన్షన్ మంజూరు.3. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వ్యక్తులపై నమోదైన అన్ని కేసులను ఉపసంహరించుకోవడం. 4. తెలంగాణ అమరవీరులు మరియు పోరాట యోధులను అధికారికంగా గుర్తించడం మరియు సత్కరించడం.5. తెలంగాణ పోరాటంలో గణనీయమైన పాత్ర పోషించిన అర్హులైన కార్యకర్తలందరికీ అదనపు సంక్షేమ ప్రయోజనాలు మరియు అధికారిక గుర్తింపు ఇవ్వాలని కోరతారు. దీనిపై మంత్రి స్పందిస్తూ తెలంగాణ ఉద్యమకారుల సంఘం సమస్యలను ముఖ్యమంత్రి ద్రుష్టి కి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు బండి రమేష్ తిలిపారు. శ్రీ వెంకటేష్ గౌడ్, సభ్యుడు,శ్రీ వేణుగోపాల్ రెడ్డి, సభ్యుడు, కమ్యూనిటీలోని ఇతర క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ

### న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



**సంగారెడ్డి(ఆకాంక్ష న్యూస్) :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ సర్టిఫికెట్లను తెలంగాణ ఇండస్ట్రియల్ చైర్మన్ ముఖ్యఅతిథిగా తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డి అందజేశారు. పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ సర్టిఫికెట్లను నిరుపేదలకు అందజేస్తూ పేద ప్రజల సొంత ఇంటి ఇందిరమ్మ ఇండ్ల కలను నెరవేర్చడం తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ ప్రజానీకానికి ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాయ మాటలు చెప్పి కుండలు పెట్టి బిందెలు మాయం చేసే బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్వాతంత్ర సమర యోధుల ఆశయాలను నెరవేర్చడంలో వెనుకడుగు వేసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పనులకు అడ్డుపడే ఘనత చింతా ప్రభాకర్ దేనని కొనియాడారు. ఇక ముందు ముందు జరగబోయే ఎన్నికల్లో మొసలి కన్నీరు కార్చే ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు..ముందు ముందు జరగబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సి డి సి చైర్మన్ రామి రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ సాడాకుల కుమార్, సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరు (చిరంజీవి), కంది కృష్ణ , మాజీ కౌన్సిలర్ అడ్వకేట్ అరుణ్ కుమార్ , మాజీ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం , కోవూరి శంకర్ గౌడ్ , గుండ్ల రవి, నాగరాజుగౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు జి టి ఆర్ , పట్నం సుభాష్ , మరియు ప్రముఖ నాయకులు , సదాశిపేట పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అసంపూర్తిగా పొత్కపల్లి నుండి గుంపుల ప్రధాన రహదారి





### ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు.

**ఓదెల, పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) :** ఓదెల మండలంలోని మడక గ్రామం నుండి గుంపుల గ్రామం వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులు ముందుగా విడతల వారీగా కొనసాగి కొన్ని భాగాలలో పూర్తయ్యాయి. అయితే, అదే మార్గంలో పొత్కపల్లి పోలీస్ స్టేషన్ నుండి 28 గేటు వరకు సుమారు ఒక కిలోమీటర్ మేరలో మాత్రం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. కొంత దూరం వరకు మట్టివేసి, రోడ్డును వెడల్పు చేసినప్పటికీ, మిగతా భాగాన్ని ఎందుకో వదిలేసిన పరిస్థితి వాహనదారులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది.ప్రత్యేకంగా శానగొండ%-% ఇందుర్తి గ్రామాల మధ్యలోని ఒర్రె కాలువ వద్ద మోరీలు వేసినా, ఆపై మట్టివేసి కలపాల్సిన రహదారిని పూర్తిగా నిర్మించకుండా వదిలేశారు. దీంతో రాత్రివేళలలో ప్రయాణించే వాహనదారులు ప్రమాద భయంతో కంగారు పడుతున్నారు. రోడ్డుపై ఎక్కడ మట్టి వేసారో అక్కడే నిలిచిపోయిన పనులు, వర్షాకాలంలో ప్రమాదకరంగా మారే అవకాశాన్ని పెంచుతున్నాయి .స్థానికులు చెబుతున్నది ప్రకారం, కొన్ని చోట్ల మోరీలు వేసిన తీరుతెన్నులే కనిపించడం లేదు. వాటిని అదుపులోకి తేవకుండా వదిలేయడంతో, ఇప్పటికే అవి శిథిలమవుతున్నాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. “ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు పరిస్థితి ఉంది” అంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారికి సంబంధించిన పనులు పూర్తయ్యాయా? లేక ఇంకా మిగిలిపోయాయా? అన్న అంశంలో స్పష్టత లేక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. అధికారులు సత్వరమే స్పందించి, ఈ రోడ్డుపై మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వాహనదారులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు వానలు పడే సమయంలో ఈ రహదారి ప్రమాదాలకు దారి తీయకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నది వారి విజ్ఞప్తి చేస్తున్నారు.

# సింగరేణిలో నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మికుల సమ్మె విజయవంతం




**గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల జేఏసీ మరియు టీబీజీకేఎస్ సంయుక్త పిలుపుతో సింగరేణి బొగ్గు గనుల్లో జరిగిన సమ్మె ప్రతిస్పందనతో విజయవంతమైంది. ఈ సమ్మెలో సింగరేణి కంపెనీలో పనిచేస్తున్న సుమారు 42 వేలమంది కార్మికులు భాగస్వామ్యమై బొగ్గు ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేశారు. ఒక్క బొగ్గు బెల్టూ బయటకు రాకుండా సింగరేణి అన్ని ఏరియాల్లో సమ్మె కొనసాగిన విధానం కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికగా నిలిచింది.కార్మికులపై అన్యాయంగా మారేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఈ కోడ్ల ద్వారా పని గంటల పెంపు, సిఎంపిఎఫ్ తగ్గింపు వంటి అనేక నష్టకరమైన అంశాలు ప్రతిపాదించబడ్డాయని కార్మిక సంఘాలు మండిపడ్డాయి. ఈ కోడ్లను వెంటనే రద్దు చేయకపోతే భవిష్యత్తులో నిరవధిక సమ్మెకు కూడా సిద్ధంగా ఉంటామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, ఆర్జీ వన్ ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి శంకర్, కేంద్ర కమిటీ నాయకులు చెల్పూరి సతీష్, పులాడి శ్రీనివాసరావు, ఇందూరు సత్యనారాయణ, ముదుంపల్లి రాజేశం పాల్గొన్నారు. అలాగే బ్రాంచ్ నాయకులు, పిట్ సెక్రటరీలు కోండ్ర అంజయ్య, మీసరాజు, ఉప్పులేటి తిరుపతి, జనగాం మల్లేష్, వాసర్ల జోసెఫ్, రొడ్డ సంపత్, అడ్డగట్ల గోపి, బొగ్గుల సాయి, దిడ్డి లక్ష్మణ్, పుప్పాల రవీందర్, భాస్కర్, దేవదాస్, ప్రదీప్, గడ్డి శీను, కరాటె రాములు, కళాధర్, నూతి రాజ్ కుమార్, వెంకట్ రెడ్డి, రెహమాన్, ఆరిఫ్, అనురాగ్, మల్లారెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్మిక సంఘాల ఐక్యత, చిత్తశుద్ధితో జరిగిన ఈ సమ్మె కేంద్రం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలకు గట్టి ప్రతిస్పందనగా మారింది.

# కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో గంజాయి ముఠా అరెస్ట్.

### రూ.3.75 లక్షల విలువైన 15 కిలోల గంజాయి స్వాధీనం....




**జమ్మికుంట(ఆకాంక్ష న్యూస్) :** ఆకస్మిక తనిఖీలో గంజాయి రవాణాకు పాల్పడుతున్న ముఠాను జమ్మికుంట పోలీసులు అరెస్టు చేశారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఎఫ్‌సీఐ గోడౌన్ సమీపంలో జరిగిన ఈ దాడిలో నలుగురు యువకులు పోలీసుల చెరపట్టులోకి వచ్చారు. వారు ఉపయోగిస్తున్న రెండు బైక్‌లు, నాలుగు మొబైల్ ఫోన్లతో పాటు, వారి వద్ద నుండి మొత్తం 15 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.3.75 లక్షలు ఉంటుందని అంచనా పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు సాయంత్రం 5.30 గంటల సమయంలో గస్తీ చేపట్టిన పోలీసులు అనుమానాస్పదంగా ఇద్దరు యువకులు రెండు బైక్‌లపై వచ్చి పారిపోతున్న ప్రయత్నాన్ని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిపై నిర్వహించిన విచారణలో గంజాయి రవాణాకు సంబంధించి పలు కీలక సమాచారం బయటపడింది. నిందితులు గత ఆరు నెలలుగా గంజాయిని పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లుగా మార్చి యువతకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అంతేగాక, ఆంధ్రప్రదేశ్ నుండి గంజాయిని తీసుకువచ్చి జమ్మికుంట ప్రాంతంలో విక్రయిస్తున్నారని కూడా విచారణలో తేలింది.ఈ మేరకు బుధవారం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించిన హుజురాబాద్ డివిజన్ ఏసీపీ వి. మాధవి మాట్లాడుతూ, మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని, ఇలాంటి మాదక ద్రవ్యాల దందాపై పోలీసులు కఠినంగా స్పందిస్తున్నారని తెలిపారు. ప్రజలు కూడా ఈ అంశంలో జాగ్రత్తగా ఉండి అనుమానాస్పద వ్యక్తులపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ దాడిలో జమ్మికుంట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రామకృష్ణ, ఎస్ఐ ఎ. సతీష్, ఎం. యాఖుబ్, హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ ఖదీర్, ఆర్. జలేందర్, ఇతర కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు కొనసాగుతున్నట్టు పోలీసులు తెలిపారు.

# తెగిపడిన 11 కేవీ విద్యుత్ తీగ.. షార్ట్ సర్క్యూట్‌తో 18 గొర్రెలు మృతి



**నెక్కొండ(ఆకాంక్ష న్యూస్) :** నెక్కొండ మండలంలోని పెద్దకొర్పోలు గ్రామంలో 11 కేవీ విద్యుత్ లైన్ మూగ జీవాల పాలిట శాపమైంది. అర్ధరాత్రి ప్రమాదవశాత్తు వైరు తెగిపడగా గొర్రెల పాకలోని మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. పెద్దకొర్పోలులో 11 కేవీ విద్యుత్ లైన్ తెగిపడి గొర్రెల షెడ్డుపై పడి పాక పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన అర్ధరాత్రి దాటాక చోటు చేసుకుంది. నూకల లక్ష్మీకి చెందిన 18 పెద్ద గొర్రెలు, పిల్లలు మృత్యువాత పడ్డాయి. ఈ సందర్భంగా బాధితురాలు లక్ష్మి రోదిస్తూ గ్రామంలోని పలు ఇళ్ల మీదుగా వెళ్తున్న 11 కేవీ విద్యుత్ వైరు ఇన్సులేటర్ ఫెయిల్ కావడంతో విద్యుత్ వైరు తెగిపడిందన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గొర్రెల పాకలోని 18 గొర్రెలు, గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డాయి. 20 గొర్రెలు అస్వస్థతకు గురైనట్లు తెలిపింది. గొర్రెల పాక పూర్తిగా దగ్ధం అయిందన్నారు. ఈ ఘటనలో మొత్తం రూ. 4 లక్షల ఆస్తి నష్టం జరిగింది. నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరింది. దీంతో పాటు ఇళ్ల మీదుగా ఉన్న 11 కేవీ లైన్‌ను తొలగించి గ్రామ మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలని కోరారు. ఇప్పటికే పలువురి పశువులు, మూగ జీవాలు మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# కూకట్‌పల్లి కల్తీ కల్లు బాధితుల్లో ముగ్గురు మృతి



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** కూకట్‌పల్లి కల్తీ కల్లు బాధితుల్లో ముగ్గురు మృతి చెందారు. బుధవారం గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మరణించగా.. ఇంట్లోనే ఉన్న మరో వ్యక్తి చనిపోయినట్లు తెలుస్తోంది. హెచ్ఎంటీ హిల్స్ సాయిచరణ్ కాలనీకి చెందిన తులసిరామ్(47), బొజ్జయ్య(55), నారాయణమ్మ(65)గా గుర్తించారు.నిన్న కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కల్తీ కల్లు సేవించిన వారిలో 19 మంది తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరారు. వైద్యం అందించిన డాక్టర్లు 24 గంటలు గడిస్తే గాని వారి పరిస్థితి చెప్పలేమని తెలిపారు. పలువురు బాధితులు వెంటిలేటర్స్‌పై చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరెకపూడి గాంధీలు బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నాంపల్లి స్పెషల్ కోర్టుకు హాజరయిన డాక్టర్ కె. లక్ష్మణ్



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** పార్లమెంట్ ఎన్నికల సమయంలో ముషీరాబాద్ లోనే దోమలగూడ పోలీస్ స్టేషన్ మరియు సూర్యాపేట పోలీస్ స్టేషన్లో కేసులు నమోదులో భాగంగా బుదవారం బిజెపి ఎంపి డాక్టర్ కె. లక్ష్మణ్ నాంపల్లి స్పెషల్ కోర్టుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాజపా ప్రభంజనాన్ని ఎదుర్కోలేక, అప్పటి %దీ=చా% ప్రభుత్వం మరియు నాయకులు రాచరిక విధానంలో తప్పుడు కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు.ఈ వేధింపుల నేపథ్యంలో, వేలాది మంది భాజపా కార్యకర్తలు కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిన విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ కూడా అనుసరిస్తోంది. మేము నమ్మిన సిద్ధాంతాల కోసం, దేశం కోసం పని చేస్తున్న నిబద్ధత గల కార్యకర్తలం. న్యాయస్థానాల పట్ల, ధర్మం పట్ల మాకు సంపూర్ణ నమ్మకం ఉంది. %దీ=చా%, కాంగ్రెస్ పార్టీల కక్ష సాధింపు చర్యలకు లొంగకుండా, మేము దేశం కోసం పని చేస్తూనే ఉంటాం,” అని పేర్కొన్నారు.

# తలదించుకుని పుస్తకాలు చదివితే భవిష్యత్ లో తలెత్తుకుని జీవిస్తాం



**కరీంనగర్(ఆకాంక్ష న్యూస్) :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తలుచుకుంటే అద్భుతాలు చేయగలరని బిజెపి కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. తలదించుకుని పుస్తకాలు చదివితే భవిష్యత్ లో తలెత్తుకుని జీవిస్తాం అని అన్నారు. బండి సంజయ్ జన్మదినం పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ‘మన మోడీ కానుక ’ పేరుతో ప్రభుత్వ పాఠశాలల పదోతరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. కేంద్రప్రభుత్వం విద్య కోసం రూ. 1.28 లక్షల కోట్లు కేటాయించిందని తెలియజేశారు. త్వరలో నరేంద్రమోడీ కిట్ లు కూడా పంపిణీ చేస్తామని, ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని చెప్పారు. తన పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడతారని, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రుల కష్టానికి సార్థకత చేకూర్చాలని బండి సంజయ్ పేర్కొన్నారు.

# కార్మిక గొంతు నొక్కే చట్టాలను వెనక్కి తీసుకోవాలి

### 8గంటల పనివిధానం పునరుద్ధరించాలి
### కార్పొరేట్ శక్తులకు తలొగ్గే విధానం మారాలి: వాసంశెట్టి
### దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న ఐ ఎన్ టి యు సి సంఘాలు




**రాజమహేంద్రవరం ,ఆకాంక్ష ప్రతినిధి :** కార్మిక గొంతు నొక్కి, కార్పొరేట్ శక్తులకు దాసోహం చేసే చట్టాలను రద్దుచేయాలని కార్మిక హక్కులను కాపాడాలని ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధరరావు డిమాండ్ చేసారు. కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ రాజమహేంద్రవరం నగరంలో జరిగిన సమ్మెలో ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో కార్మికులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కోటగుమ్మం సెంటర్ లో నిరసన ర్యాలీలో వాసంశెట్టి గంగాధరరావు మాట్లాడుతూ కార్మిక చట్టాలు రద్దు చేసి లేబర్ కోడ్స్ ను ఉపసంరించాలని డిమాండ్ చేశారు. ఎప్పటి నుంచో పోరాటం చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పనివిధానాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పది గంటలకు పెంచుతూ చేయడం దారుణమన్నారు. తక్షణం దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. 44కార్మిక చట్టాలని కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకె 4 చట్టాలుగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఇవి అమలులోకి వస్తే కార్మికవర్గం 200 ఏళ్ల వెనుకటి పరిస్థితులకు నెట్టబడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 25కోట్ల మంది కార్మికులు నస్తాపోతారని ఆయన అన్నారు. రాజమండ్రి ఆటో వర్కర్స్ యూనియన్ కి చెందిన టి నరసింహారావు, ఎం ధనరాజు, జె శ్రీనివాసరావు, ఎ రవి, కొడమంచిలి కోటి, రామారావు, పురుషోత్తం, చిన్నారావు, ఎన్ బాబీ, ఇరుసుమళ్ల వాసు, పిల్లి గోవిందరాజు, కడియం పేపరు మిల్లుకు చెందిన గుత్తుల సాయిబాబు, పి సత్యనారాయణ, ఎం చిన్నారావు, జి సత్యనారాయణ మూర్తి, పిఎన్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాలలో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై కృష్ణా దేవి పేట పోలీసు తనిఖీలు



**గొలుగొండ , ఆకాంక్ష ప్రతినిధి :** రహస్యంగా కిరాణా షాపులు, పాన్ షాపులలో అమ్మకాలు సాగిస్తున్న ఖైనీ , గుట్కా వంటి పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై కృష్ణదేవపేట పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. మంగళవారం కృష్ణా దేవి పేట ఎస్సైఆధ్వర్యంలో సిబ్బంది గ్రామాలలో ఖైనీ, గుట్కా, పాన్ పరాగ్, వంటి పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై తారకేశ్వరరావు మాట్లాడుతూ, చట్ట ప్రకారం విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో ఈ రకమైన నిషేధిత పదార్థాల అమ్మకం నేరంగా పరిగణించబడుతుందన్నారు . ఈ నేపథ్యంలో గ్రామంలోని పాఠశాలలు, కాలేజీలకు సమీపంగా ఉన్న అన్ని దుకాణాలను తనిఖీ చేశామని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న దుకాణదారులపై చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ చర్యలు చేపట్టామన్నారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో ఎవరైనా ఖైనీ, గుట్కాలు వంటి ఉత్పత్తులు విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై వై తారకేశ్వరరావు హెచ్చరించారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా పండ తోటలు పెంచే కార్యక్రమం



**నాతవరం ,ఆకాంక్ష పతినిధి :** నాతవరం మండల చెర్లోపాలెం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంచే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర హాజరై ఈ కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల వవన్ కళ్యాణ్ సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు కలిగి ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతుల పొలంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటిన రైతులకు వాటి సంరక్షణ కొరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఉపాధి హామీ పథకం ద్వారా వండ్ల మొక్కలు పెంపకం చేపట్టి ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపిడిఒ ఉషశ్రీ, ఏపిఓ దాసరి కొండాజీ, వీఆర్పీ నూకరాజు, జనసేవ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, నల్లబెల్లి దేముడునాయుడు, పంచాయతీ సెక్రటరీ లోవరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు

**సింహాచలం ఆకాంక్ష పతినిధి :** బుధవారం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, స్వామి వారి నీ దర్శించుకున్నారు వీరికి దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు స్వాగతం పలికి ముందుగా స్వామివారి కప్పస్తంభము ఆ లింగనము చేయించి తదుపరి స్వామి వారి దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి దేవాదాయ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదము పటము బహుకరించారు వీరితో ఆలయ కార్య నిర్వహణాధికారి వేంద్ర త్రినాధ రావు తదితరులు ఉన్నారు.

# ప్రజా శ్రేయస్సే కూటమి నాయకుల ముఖ్య ధ్యేయం

### రమణయ్యపేట కూటమి నాయకులు



**కాకినాడ రూరల్ ,ఆకాంక్ష ప్రతినిధి :** కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేటలో రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఆదేశాలతో సరవేగంగా కాలువతీత పనులు కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ కాలనీ వద్ద ఉన్న మురికి కాలువ లో ఉన్న సిల్టును గట్లపై ఉన్న తుప్పలను ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పనుల్లో భాగంగా శుభ్రం చేయడం జరుగుతుందని, అలాగే రాబోయే రోజుల్లో వర్షా కాలం సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టి శుభ్రం చేయించడం జరుగుతుందని తెలుగుదేశం నాయకులు, మాజీ ఎంపీటీసీ రాయుడు అనిల్, రమణయ్యయపేట జనసేన నాయకులు త్షాటికాయల వీరబాబు స్పష్టం చేశారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఆదేశాల మేరకు స్థానిక ఎన్డీఏ నాయకులంతా కలిసి గ్రామంలోని ప్రధాన కాలువ కావడంతో అటు పరిశ్రమల వాడి నుంచి, ఇటు చుట్టుపక్కల కాలనీల నుంచి మురికి నీరు వచ్చి ఎక్కువగా చేరడం వల్ల తరచూ కాలువ మురికి తోటి, వ్యర్థాలతోనూ నిండిపోతుందని అనిల్ తెలిపారు. విషయాన్ని పంచాయతీ అధికారులకు తెలుపుగా ఉపాధి కూలీలతో కాలువను శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. పార్టీ పరంగా కాకుండా ప్రజల సమస్యలు



దృష్టిలో పెట్టుకొని ఎన్డీఏ కూటమిలో ఉన్న వారంతా ఈ కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రంపై దృష్టి పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాటికాయలు వీరబాబు, రమణయ్యపేట గ్రామ అధ్యక్షులు కుడిపూడి బాలాజీ, గిడుతూరి శ్రీనివాసు, తెలుగుదేశం నాయకులు, మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి సత్యనారాయణ, ఉపాధి హామీ కూలీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో దేశవ్యాప్త కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమ్మె




**జంగారెడ్డిగూడెం ,ఆకాంక్ష ప్రతినిధి :** దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జంగారెడ్డిగూడెంలో ఏఐటీయూసీ సిఐటియు ఐ ఎఫ్ టి అనుబంధ ప్రజా సంఘాలు మరియు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘాల ఆధ్వర్యంలో వందలాది మందితో బస్టాండ్ లో సభ జరిగింది వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మానుకొండ జీవరత్నం ఏఐటీయూసీ నాయకులు కే విగ్నేష్ ఐ ఎఫ్ టి యు నాయకులు ఏరుబండి వీర్రాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేడు కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా పరిపాలన కొనసాగిస్తున్నదని అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ తెచ్చారని ఇది దుర్మార్గమైన చర్య అని ఈ లేబర్ కోడ్లు ఉపసంహరించే వరకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు 1886లో పని దినం కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేసి అనేక వందల మంది అమరులయ్యారని ప్రపంచవ్యాప్తంగా ఆ తర్వాత ఎనిమిది గంటల పని విధానం అమలయిందని ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అదే పని గంటల విధానం అమలవుతుందని కానీ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను బానిస సమాజం వైపు తీసుకెళ్లాలని ఆలోచనతో 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని 10 గంటల పని విధానం అమలు చేయాలని కూటమి ప్రభుత్వం చట్టాలు చేస్తున్నాయని అన్నారు కనీస వేతనం 26 వేలు ఉండాలని గతంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ ప్రకటించిన ఇంతవరకు అమలు చేయలేదని నిత్యవసర వస్తువుల విపరీతంగా పెంచి వేస్తున్నారని ఒకపక్క ఉపాధి అవకాశాలు లేకుండా మరోపక్క ఉద్యోగ అవకాశాలు తీసివేస్తూ నిత్యవసర వస్తువుల ధరలు సామాన్యునికి అందనంత విధంగా పెంచి వేస్తున్నారని ఈ ప్రజా వ్యతిరేక విధానాలకి వ్యతిరేకంగా కార్మిక వర్గం విశాల ఐక్య పోరాటం ద్వారా ఉద్యమించి ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కెవి రమణ ఏఐటీయూసీ నాయకులు కుంచె వసంతరావులు మాట్లాడుతూ నేడు కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో ఆదాని అంబానీ చెప్పినట్లుగా నడుస్తూ అన్ని వర్గాల ప్రజల హక్కులను హరించి వేస్తున్నారని నేడు వ్యవసాయ వ్యతిరేక చట్టాలు తీసుకువస్తూ భారత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్లపెట్టాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని అదే విధంగా దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెడుతున్నారని ప్రభుత్వ సంపద లేకుండా ప్రైవేటుపరం చేస్తున్నారని దీనివల్ల దేశ ఆర్థిక పరిస్థితి తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని విమర్శించారు వారు మాట్లాడుతూ నేడు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వారిని రెగ్యులర్ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదని నెరవేర్చకపోగా నేడు లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగస్తులను కాంట్రాక్ట్ పరంగా తీసుకుని నాలుగు సంవత్సరాలు ఐదు సంవత్సరాలు కాంట్రాక్ట్ ఇస్తారని రెగ్యులర్ ఉద్యోగాలు లేకుండా చేస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్య అని అదే విధంగా అన్ని వర్గాల ఉద్యోగ కార్మిక వర్గాలకు ఉన్న చట్టాలను రద్దు చేశారని విలేకరులకు ఉన్నటువంటి హక్కులను కూడా రద్దు చేస్తూ జీవితాలు గ్యారెంటీ లేకుండా చిన్నాభిన్నం చేస్తున్నారని ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు ఇంకా ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె సుభాషిని పి సూర్యారావు సిపిఐ నాయకులు జేవి రమణ రాజు ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి మొల్లేటి శ్రీను లు మాట్లాడారు అంతకుముందు పాత పంచాయతీ ఆఫీస్ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుండి వందలాది మందితో భారీ ప్రదర్శన జరిగింది కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు ఉద్యోగ కార్మికులకు ఉరితాడ్లు అని నాలుగు ఉరితాడ్లు కట్టుకొని ప్రదర్శన కొనసాగింది ఈ ప్రదర్శన పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుండి బుట్టాయిగూడెం రోడ్డు మీదుగా గంగానమ్మ గుడి నుండి ఆర్టీసీ బస్సు బస్టాండ్ చేరుకుంది ఈ కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి బాలరాజు డివైఎఫ్ఐ నాయకులు సూర్యకిరణ్ ఎస్.కె మాబూ సుభాని అందుగుల ప్రభాకర్ ఏఐటీయూసీ నాయకులు కంతేటి వెంకట్రావు నిమ్మల సుబ్బారావు బొక్క శ్రీనివాస్ పితాని సురేష్ బాబు అరుణోదయ సంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు కరకల ప్రతాప్ అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు ఉకే వీర్రాజు కాకి నాగరాజు గుజ్జు రమేష్ బాబు ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు నాయకులు కే రామలక్ష్మి ఐ ఎఫ్ టి యు నాయకులు ఎడ్లపల్లి బుజ్జియ్య తీయాల గణేష్ సిరి బత్తుల యేసు గంపల వెంకటేష్ తదితరులు నాయకత్వం వహించారు.

# కాకినాడ రూరల్ లో పారిశ్రామిక సమ్మె జయప్రదం.

- నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కదం తొక్కిన కార్మికలోకం.
- సర్పవరం జంక్షన్ లో ర్యాలీ, మానవహారం, బహిరంగ సభ





**కాకినాడ రూరల్ ,ఆకాంక్ష ప్రతినిధి :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కాకినాడ రూరల్ పారిశ్రామిక ప్రాంతంలో జయప్రదం జరిగింది. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, ఓఎన్జిసి, ప్యారి సుగర్, రిలయన్స్, ఆయిల్ కంపెనీలు వివిధ పరిశ్రమలు ఎదుట కార్మికులు పెద్ద ఎత్తున నిరసన తెలియజేసి సమ్మె జయప్రదం చేశారు. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జట్టు వర్కర్స్ 600 మంది కార్మికులు స్వచ్ఛందంగా సమ్మె ప్రకటించి కోరమండల్ కంపెనీ గేటు ముందు నిరసన తెలియజేశారు. సర్పవరం జంక్షన్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించి అనంతరం విశాఖ డైరీ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ గోవిందరాజులు, సిఐటియు కాకినాడ రూరల్ కార్యదర్శి తొట్టిపూడి రాజా, సిహెచ్ అజయ్ కుమార్, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జట్టు వర్కర్ యూనియన్ ప్రెసిడెంట్ పి. శ్రీనివాస్, అంగన్వాడీ యూనియన్ కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ కార్యదర్శి వీరమణి, ఆశా వర్కర్స్ యూనియన్ కాకినాడ రూరల్ కార్యదర్శి మొగలి బేబీ, మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం అత్యంత దారుణంగా రద్దు చేయడం నిరసనగా ఈ సమ్మె చేస్తున్నమన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మండుటెండలో కార్మికులు నిరసన తెలియజేశారన్నారు. అంగన్వాడి, ఆశా, పంచాయతీ కార్మికుల వర్కర్స్ జీతాలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను ఆంధ్ర రాష్ట్రంలో అమలు చేయడం కోసం ఓటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ ప్రయత్నాలను కార్మిక వర్గం తిప్పుకొట్టకపోతే కార్మికులపై పెను భారాలు, పని గంటలు పెరుగుతాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ 8 గంటల నుండి 10 గంటల పని పెంచాలని చేసిన నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాల కోసం మాట్లాడకుండా పని గంటల పెంపుదల కోసం మాట్లాడడం ఓటమి ప్రభుత్వ పాలనను ఏ కోణంలో చూడాలని ప్రశ్నించారు. కాకినాడ రూరల్ లో కొని పంచాయతీ కార్మికులకు రెండు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదన్నారు. ప్రశ్నిస్తామని వచ్చిన పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు, కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. కాకినాడ రూరల్ లో ఉన్న పరిశ్రమంలో స్థానికులకు 75% ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఆశా వర్కర్ల పై రాజకీయ వేధింపులు ఆపాలని యాప్ ల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా కనీస వేతనం 26000 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు విడనాడకపోతే భవిష్యత్తులో తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ రూరల్ నాయకులు అంబటి రామకృష్ణ, వి. సూర్యం, చిట్టూరి విజయకుమార్ పరిశ్రమ కార్మికులు సత్యనారాయణ, బలరాం, సంగీతరావు, శ్రీహరి, రాంబాబు, సింహాద్రి, చంద్రశేఖర్, అప్పలరాజు, సాయి, వీరబాబు, శ్రీను, అంగడి శ్రీను, నూకరాజు, అప్పలరాజు, ధనుష్ కృపా, సురేంద్ర సివిల్ అండ్ మెకానిక్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాము, వీరభద్రరావు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు చామంతి, వరలక్ష్మి, అన్నపూర్ణ, మహాలక్ష్మి, రాజేశ్వరి, తనుజ, అప్పలకొండ, లక్ష్మి, పద్మ, బేబీ ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సింహాద్రి, రోజా, రాణి, పంచాయతీ వర్కర్లు ఏసు, రాంబాబు, శ్రీను, సందీప్, రమణ, సుబ్బారావు, గణపతి, సుబ్రహ్మణ్యం, అప్పారావు, వరలక్ష్మి, దేవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులకు దుస్సాలువాలు కప్పి ఘనంగా సత్కరించిన జై భీమ్ జర్నలిస్ట్ సంఘం సోదరులు

## అల్లూరి జిల్లా,జై భీమ్ జర్నలిస్ట్ సంఘం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు

**అల్లూరి జిల్లా పాడేరు/(ఆకాంక్ష న్యూస్) జూలై 09:** అల్లూరి జిల్లా ప్రధాన కేంద్రంలో గల జిల్లా అధికారులను నేడు జై భీమ్ జర్నలిస్టుల సంఘం సోదరులు నేడు మర్యాదపూర్వకంగా కలిసి అధికారులందరికీ దుశ్శలువాలు కప్పి జై భీమ్ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ తరుణంలో జై భీమ్ జర్నలిస్టుల సంఘం సభ్యులకు అధికారులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా, డి ఎస్ స్పి సహభాజ్ అహమ్మద్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు పురస్కరించి జై భీమ్ సంఘం జర్నలిస్టుల సోదరులు చేపట్టిన సేవా కార్యక్రమం కు నన్ను ఆహ్వానించారు, అయితే కొన్ని



అనివార్య కారణాల వలన నేను హాజరు కాకపోవడం చాలా బాధాకరంగా ఉందని, అయితే నేను హాజరు కాలేక పోయినప్పటికీ హుకుంపేట పోలీస్ స్టేషన్లో అందుబాటులో ఉన్న సిబ్బందిని హాజరుకావాలని తెలియజేశాను, హాజరైన వారు నాకు ఫోన్ చేసి చెప్పిన విషయం ఏమిటంటే సార్ కార్యక్రమం అయితే చాలా గొప్పగా విజయవంతంగా జరిగింది. ముఖ్యమైన విషయం ఏమిటంటే గతంలో అనేకమంది చేపట్టిన సేవా కార్యక్రమంలో మహిళలకు చీరలు పంపిణీ చేసేవారు కానీ చీరాలతో పాటు పురుషులకు శాలువాలు కూడా ఉచితంగా పంపిణీ చేశారని,అంతేకాకుండా ఒకవైపు అధికారులు మరోవైపు నాయకులు కూడా ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు అని నాకు తెలియజేశారు. నిజంగా అంతటా మహోన్నతమైన కార్యక్రమం మీ అందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. నేడు డిస్పి అహ్మద్,పాడేరు డిపిఆర్ఓలు,రాములు, సీఐ ధీనబంధు హుకుంపేట సిఐ సన్యాసినాయుడు మరియు పలువులను జై భీమ్ జర్నలిస్టు సంఘం సోదరులు పుష్పగుచ్చాలు అందజేసి దుస్సాలువాలు కప్పి ఘనంగా సత్కరించిన్న అల్లూరి జిల్లా జై భీమ్

# కార్మిక సంక్షేమం పక్కన పెట్టి కార్పొరేట్‌లకు మద్దతు

## "కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించాలి" - సీఐటీయూ నేతల డిమాండ్

### సిఐటియు జిల్లా నాయకులు ధనుంజయ్

**అల్లూరి జిల్లా,చింతపల్లి (ఆకాంక్ష న్యూస్) జూలై 09 :-** కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు పాంగి ధనుంజయ్ డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ సంఘాల సమ్మె నేపథ్యంలో చింతపల్లి మండల కేంద్రంలో అన్ని రంగాల కార్మికులతో కలిసి సీఐటీయూ మండల కార్యదర్శి సాగిన చిరంజీవి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాంగి ధనుంజయ్ మాట్లాడుతూ "కేవలం కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చేందుకు



మాత్రమే లేబర్ కోడ్‌లు తీసుకొచ్చారు. వీటి అమలుతో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. వేతనాలు, హక్కులు అడిగే హక్కు లేకుండా పోతుంది. సంఘం పెట్టుకునే స్వాతంత్ర్యం హరించబడుతుంది. కనీసంగా నిరసన తెలియజేసే అవకాశం కూడా ఉండదు. ఇది కార్మికుల శ్రమను దోచుకునే కుట్ర అని తీవ్రంగా విమర్శించారు. ప్రజలు, కార్మికులు ఓటు వేసి గెలిపించిన ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు మద్దతు ఇస్తోంది. నిజంగా కార్మికుల సంక్షేమం కోరుకుంటే కనీస వేతనాలను అమలు చేయాలి. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించాలి. రిటైర్మెంట్ సౌకర్యాలను కల్పించి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకొచ్చే చట్టాలు కార్మికులను అన్యాయం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలు పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ వంటి హక్కులను కూడా ఇవ్వకుండా మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయని ధనుంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ జిల్లా నాయకులు పెంటమ్మ, రాములమ్మ, ఆస్పత్రి స్వీపర్ల యూనియన్ నాయకుడు ఈశ్వరరావు, మిడ్ డే మీల్ నిర్వాహకురాలు లక్ష్మి, ఆటో యూనియన్ అధ్యక్షుడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, పంచాయతీ సిబ్బంది, ఆసుపత్రి స్వీపర్లు, బ్యాంకింగ్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు, ఆటో యూనియన్ సభ్యులు భారీ సంఖ్యలో హాజరై సమ్మెను విజయవంతం చేశారు.

# తెలుగు తమ్ముళ్ళు రాబోయే సంస్థాగతసమరానికి సిద్ధంకండి

## రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పిలుపు

**రంపచోడవరం నియోజకవర్గం (ఆకాంక్ష న్యూస్) రిపోర్టర్ జులై 09** రంపచోడవరం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి అద్యక్షతన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పై సమీక్ష సమావేశం జరిగింది. తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రంపచోడవరం లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ త్వరలో ఏర్పాటు కాబోతున్న తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు అందరి సమన్వయం తో జరుగుతాయని తెలిపారు. తేది 15-07-2025 నా అడ్డతీగల మండలంలో తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ ఎన్నిక, 16-07-2025 న గంగవరం మండలం పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుందని తెలిపారు.. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నాయకులు మాట్లాడుతూ టిడిపి పార్టీ కోసం శ్రమించిన అందరికీ సముచిత స్థానం కల్పించేలా ఎమ్మెల్యే చొరవ తీసుకొని.., చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని పలువురు కోరారు. ఈ సమావేశానికి రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూ రమేష్,వంతల రాజేశ్వరి, జీసీసి డైరెక్టర్ గొర్లె సునీత, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, ఏఎంసీ చైర్మన్ లోతా




లక్ష్మణ రావు, కరకా వెంకటరమణ, శివాజీ, 11 మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, జమాల్ ఖాన్, సొసైటీ సభ్యులు, నియోజకవర్గ ఎన్నికల సంస్థాగత ఎన్నికల పరిశీలకులు కొత్త వెంకటేశ్వరరావు, ముడి నారాయణస్వామి గారు, 11 మండలాల ఎన్నికల పరిశీలకులు గొంది నాగేశ్వరరావు, సుభాష్ చంద్రబోస్ అప్పారావు, మహిళా నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండవ విడత "పిచికారి" కార్యక్రమం ప్రారంభం.



**(ఆకాంక్ష న్యూస్) అరకు జూలై 09 :-** మండల పరిధిలో ఉన్న 242 గ్రామాలకు రెండవ విడత ఇండోర్ రిస్యూల్ స్ప్రే ఏసీఎం 5% పిచికారి మందు కార్యక్రమం భీమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సింగవరం గ్రామంలో మండల మలేరియా సబ్ యూనిట్ అధికారి బి బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమవరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భీమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ప్రజలందరు ప్రతి ఇంటి లోపల స్ప్రేయింగ్ చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలలోనీ నీరు నిలవ లేకుండా చూసుకోవాలని వారానికి ఒకసారి నీటి తొట్టెలు శుభ్రపరుచుకోవాలని నిలువ కుండీలకు మూతలు వేసుకోవాలనీ తప్పనిసరిగా దోమతెరలు వాడాలనీ ఆయన సూచించారు. ఈ కార్యక్రమనాకి పీహెచ్సీ వైద్య సిబ్బంది ఆశా వర్కర్స్ పాల్గొన్నారు. అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి జ్ఞానేశ్వరి సెక్టగుడ గ్రామంలో ప్రారంభించారు. పినకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రూప్ చంద్ తీగలబంధ గ్రామంలో ప్రారంభించారు.

# రాజస్థాన్‌లో కుప్పకూలిన యుద్ధ విమానం.. ఒకరు మృతి



**రతన్‌ఘర్(ఆకాంక్ష న్యూస్) :** రాజస్థాన్‌లోని చురు జిల్లా రతన్‌ఘర్‌లో ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన జాగ్వర్ విమానం ) కుప్పకూలిపోయింది. ఈ యుద్ధ విమానం సూరత్‌గఢ్‌లోని ఎయిర్‌బేస్ నుంచి టేకాఫ్ అయింది. ఆకాశంలో ఉండగానే విమానం నియంత్రణ కోల్పోయిందని స్థానికులు చెబుతున్నారు. విమానం కూలిన పొలాల్లో కూలడంతో అక్కడ మంటలు చెలరేగాయి. స్థానికులు మంటలను అదుపు చేశామని చెప్పారు. కూలిన విమానం నుంచి ఒకరి మృతదేహాన్ని బయటక తీశామని స్థానికులు పేర్కొన్నారు. అయితే భారత వాయుసేన మాత్రం ఇద్దరు పైలట్లకు తీవ్ర గాయాలైనట్లు ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఈ ప్రమాదంలో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని పేర్కొంది. అయితే ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు, ఆర్మీ అధికారులు ఘటనస్థలానికి చేరుకొని ఘటన ఎలా జరిగిందని దర్యాప్తు చేస్తున్నారు.

# భారత్ లోనూ అందుబాటులోకి గూగుల్ సెర్చ్ ఏఐ మోడ్'




**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఏ సమాచారం కావాలన్నా.. 'గూగుల్ సెర్చ్' ఓపెన్ చేయాల్సిందే! ప్రపంచవ్యాప్తంగా దాదాపు 90 శాతం మందికి ఇదే పెద్దదిక్కు. ప్రతిరోజూ 850 కోట్ల శోధనలను ప్రాసెస్ చేస్తుంది. యూజర్లు అడిగిన సమాచారాన్ని.. సంబంధిత వెబ్‌లింక్‌లను వెతికి ఇస్తుంది. అయితే, చాట్‌జీపీటీ రాకతో గూగుల్ కూడా 'ఏఐ' వైపు అడుగులు వేసింది. తన సెర్చ్ ఇంజిన్‌కు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను అనుసంధానం చేసింది. ఇప్పటికే అమెరికాలో విడుదలై విజయవంతంగా సేవలు అందిస్తున్న 'గూగుల్ సెర్చ్ ఏఐ మోడ్' ఇప్పుడు భారత్ లోనూ అందుబాటులోకి వచ్చింది. ఎలాంటి సైన్‌అప్స్ చేయకుండానే డైరెక్ట్‌గా మొబైల్, వెబ్ వెర్షన్లలో ఏఐ ఆధారిత శోధనలు చేసుకోవచ్చు. ఇప్పటివరకు గూగుల్‌లో ఏదైనా వెతికితే.. అందుకు సంబంధించిన వెబ్‌లింక్‌లు మాత్రమే వచ్చేవి. కొన్ని సంక్లిష్టమైన ప్రశ్నలకు జవాబులు దొరికేవి కాదు కానీ, ఈ సరికొత్త ఏఐ మోడ్ టూల్‌తో.. ఎలాంటి ప్రశ్నకైనా ఇట్టే సమాధానం దొరుకుతుంది. వినియోగదారుల మనసులో ఏమున్నా.. గూగుల్‌ను నేరుగా అడగొచ్చు. వాటికి గూగుల్ ఏఐ టూల్ 'జెమిని' సహాయంతో సమాధానాన్ని అందిస్తుంది. అందుకే, ఈ గూగుల్ సెర్చ్ ఏఐ మోడ్‌ను 'జెమిని 2.5' వెర్షన్‌గా చెబుతున్నారు. ప్రస్తుతానికి ఇంగ్లీషులో మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలోనే తెలుగుతోపాటు ఇతర ప్రాంతీయ భాషల్లోనూ సేవలు అందించనున్నది

భారత్ లోనూ అందుబాటులోకి గూగుల్ సెర్చ్ ఏఐ మోడ్'




**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఏ సమాచారం కావాలన్నా.. 'గూగుల్ సెర్చ్' ఓపెన్ చేయాల్సిందే! ప్రపంచవ్యాప్తంగా దాదాపు 90 శాతం మందికి ఇదే పెద్దదిక్కు. ప్రతిరోజూ 850 కోట్ల శోధనలను ప్రాసెస్ చేస్తుంది. యూజర్లు అడిగిన సమాచారాన్ని.. సంబంధిత వెబ్‌లింక్‌లను వెతికి ఇస్తుంది. అయితే, చాట్‌జీపీటీ రాకతో గూగుల్ కూడా 'ఏఐ' వైపు అడుగులు వేసింది. తన సెర్చ్ ఇంజిన్‌కు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను అనుసంధానం చేసింది. ఇప్పటికే అమెరికాలో విడుదలై విజయవంతంగా సేవలు అందిస్తున్న 'గూగుల్ సెర్చ్ ఏఐ మోడ్' ఇప్పుడు భారత్ లోనూ అందుబాటులోకి వచ్చింది. ఎలాంటి సైన్‌అప్స్ చేయకుండానే డైరెక్ట్‌గా మొబైల్, వెబ్ వెర్షన్లలో ఏఐ ఆధారిత శోధనలు చేసుకోవచ్చు. ఇప్పటివరకు గూగుల్‌లో ఏదైనా వెతికితే.. అందుకు సంబంధించిన వెబ్‌లింక్‌లు మాత్రమే వచ్చేవి. కొన్ని సంక్లిష్టమైన ప్రశ్నలకు జవాబులు దొరికేవి కాదు కానీ, ఈ సరికొత్త ఏఐ మోడ్ టూల్‌తో.. ఎలాంటి ప్రశ్నకైనా ఇట్టే సమాధానం దొరుకుతుంది. వినియోగదారుల మనసులో ఏమున్నా.. గూగుల్‌ను నేరుగా అడగొచ్చు. వాటికి గూగుల్ ఏఐ టూల్ 'జెమిని' సహాయంతో సమాధానాన్ని అందిస్తుంది. అందుకే, ఈ గూగుల్ సెర్చ్ ఏఐ మోడ్‌ను 'జెమిని 2.5' వెర్షన్‌గా చెబుతున్నారు. ప్రస్తుతానికి ఇంగ్లీషులో మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలోనే తెలుగుతోపాటు ఇతర ప్రాంతీయ భాషల్లోనూ సేవలు అందించనున్నది

# కరీంనగర్ జిల్లా మారుతినగర్‌లో మహిళపై దాడి

**కరీంనగర్(ఆకాంక్ష న్యూస్) :** కరీంనగర్ పట్టణంలోని మారుతినగర్‌లో దారుణ సంఘటన చోటు చేసుకుంది. బుధవారం ఉదయం గుర్తు తెలియని దుండగుడు ఓ మహిళపై దాడికి పాల్పడి, ఆమె మెడలో ఉన్న పుస్తెలతాడును అపహరించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. మారుతినగర్ ప్రాంతానికి చెందిన స్వరూప అనే మహిళ ఉదయం ఇంటి పనులు ముగించుకొని బయటకు వచ్చిన సమయంలో ఓ వ్యక్తి అకస్మాత్తుగా ఆమెను వెంబడించాడు. అనంతరం ఆమెను బెదిరించి బలవంతంగా మెడలో ఉన్న పుస్తెలతాడును లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడు. దాడిలో స్వరూపకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. పూర్తి భయాందోళనకు గురైన బాధితురాలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలు పరిశీలించడానికి చర్యలు తీసుకున్నారు. నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఇటువంటి ఘటనలు పట్టణ ప్రజల్లో భయాందోళనకు కారణమవుతున్నాయి. పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినచో వెంటనే సమాచారం అందించాలని కోరుతున్నారు. పోలీసుల దర్యాప్తుతో పాటు సంఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది.

# గుజరాత్ రాష్ట్రంలో ఘోర ప్రమాదం.. వంతెన కూలి తొమ్మిది మంది మృతి



**గాంధీనగర్(ఆకాంక్ష న్యూస్) :** గుజరాత్ రాష్ట్రంలో ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. వడోదర జిల్లాలోని మహిసాగర్ నది పై ఉన్న గంభీర్ వంతెన బుధవారం ఉదయం ఒక్కసారిగా కుప్పకూలి పోయింది దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య తాజాగా తొమ్మిదికి పెరిగింది.గుజరాత్‌లోని వడోదర–ఆనంద్ పట్టణాలను కలుపుతున్న ఈ వంతెనను 45 ఏళ్ల క్రితం నిర్మించారు. అయితే, చాలా కాలంగా ఈ వంతెన శిథిలావస్థకు చేరినట్లు స్థానికులు తెలిపారు. తాజా ఘటనతో ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. మరోవైపు ప్రమాద స్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నదిలో పడిన వాహనాలను తొలగించడానికి వడోదర అగ్నిమాపక శాఖ బృందాలు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాలు చర్యలు తీసుకుంటున్నాయి. మరోవైపు ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

**బీజేపీ డబుల్ ఇంజిన్ మోడల్ మరోసారి బట్టబయలు..**

వంతెన కూలిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) స్పందించారు. ఈ ఘటనతో బీజేపీ డబుల్ ఇంజిన్ మోడల్ మరోసారి బట్టబయలు అయిందని కేటీఆర్ పేర్కొన్నారు. 'మోర్బీ వంతెన కూలి 140 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన విషాదం మరువకముందే, డబుల్ ఇంజన్ బీజేపీ సర్కార్ ఉన్న గుజరాత్‌లో మరో వంతెన నదిలో కూలిపోయింది. గుజరాత్‌లో, డబుల్ ఇంజిన్ ఉన్న బీహార్, మధ్యప్రదేశ్‌లలో వంతెనలు వరుసగా ఎందుకు కూలుతున్నాయి..? వీటిపై ఎన్‌డీఎస్‌ఏ లేదా ఇతర భద్రతా సంస్థలు విచారణ జరుపుతాయా..? ఇదేనా మీరు గొప్పలు చెప్పుకునే గుజరాత్ 'మోడల్'? ప్రజల ప్రాణాలు తీసే నిర్లక్ష్యంపై బీజేపీ సమాధానం చెప్పాలి..!' అని డిమాండ్ చేశారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# పెద్దపల్లి జిల్లా ఓదెలలో విషాదం

## కొలనూరుకు చెందిన వ్యక్తి పురుగుల మందు తాగి మృతి...



**ఓదెల,పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్):** ఓదెల మండలం కొలనూరు గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మాటేటి రాజేశం (46) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. రాజేశంకు గతంలో వివాహం జరిగినప్పటికీ, వివాహ బంధం నిలవకపోవడంతో విడాకులు తీసుకున్నాడు. అప్పటి నుంచి ఒంటరితనంతో బాధపడుతూ మద్యం వ్యసనానికి లోనయ్యాడు. ఈ పరిస్థితుల్లో జీవితంపై విరక్తి చెందిన అతను బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు.అతని ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఎంజీఎం ఆసుపత్రి వరంగల్‌కు తరలించారు. అయితే, చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 9 గంటల ప్రాంతంలో రాజేశం మృతిచెందాడు.ఈ ఘటనపై మృతుడి అన్న మాటేటి గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు, ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని పోత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ తెలిపారు.

# సంగారెడ్డి జిల్లాలో యువతి హత్య..



**సంగారెడ్డి(ఆకాంక్ష న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలో ప్రేమ వ్యవహారం దారుణ హత్యకు దారి తీసింది. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ (25) అనే యువకుడు సంగారెడ్డి జిల్లా బండ్లగూడ ప్రాంతంలో నివసిస్తున్న రమ్య (23) అనే యువతితో గత కొంత కాలంగా ప్రేమలో ఉన్నాడు. అయితే ఆరు నెలల క్రితం వారి ప్రేమ విషయాన్ని తెలుసుకున్న రమ్య తల్లిదండ్రులు వీరి పెళ్లికి నిరాకరించడంతో వీరి మధ్య విభేదాలు మొదలయ్యాయి.తాజాగా వారం రోజులుగా రమ్య తనతో సంప్రదించకపోవడంతో ప్రవీణ్ ఆమెను పలుమార్లు కలవడానికి ప్రయత్నించాడు. కానీ రమ్య స్పందించకపోవడంతో సోమవారం నాడు ఆమె నివాసానికి వెళ్లిన ప్రవీణ్, తీవ్ర మనస్తాపానికి లోనై గొడవపడి ఆమెపై దాడి చేశాడు. ఘర్షణలో భాగంగా రమ్య గొంతు కోసి ఆమెను అక్కడికక్కడే హతమార్చాడు.హత్య అనంతరం పరారైన ప్రవీణ్‌ను పోలీసులు కొద్ది గంటల్లోనే పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ప్రేమించిన అమ్మాయి తనకు దక్కలేదని, అందుకే ఆమెను ఇంకెవరికీ దక్కనివ్వకూడదనే ఉద్దేశంతో హత్య చేశానని ప్రవీణ్ ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు.ఈ హత్య సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపగా, పోలీసులు కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సింగరేణి కార్మికుల సమ్మె విజయవంతం

**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక సమ్మెలో భాగంగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు ఆర్జీ–3 డివిజన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సమ్మెను విజయవంతం చేసినందుకు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) కార్మికులకు విప్లవ జేజేలు ప్రకటించింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న మాట్లాడుతూ, "కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తోంది. ఇప్పటికే 44 కార్మిక చట్టాలను 29కి కుదించి నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చి కార్మికుల హక్కులను కోల్పోయేలా చేసింది. కార్మిక వర్గాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నిస్తోంది," అని ఆరోపించారు.ఈ విధానాల నిరసనగా దేశవ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ, రైతు సంఘాలు ఈ రోజు చేపట్టిన సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనడం గర్వకారణమన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే భవిష్యత్తులో కార్మిక వర్గం తీవ్ర స్థాయిలో తిరగబడుతుందని హెచ్చరించారు.సమ్మెను విజయవంతం చేసిన ఆర్జీ–3 డివిజన్ కాంట్రాక్ట్ కార్మికులకు ఐఎఫ్‌టీయూ మరోసారి విప్లవ జేజేలు తెలిపింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు ఆర్. మోహన్, కె. మోహన్, రవి, శ్రీనివాస్, సత్తయ్య, రాజశేఖర్, పి.లక్ష్మి, ఈ.లక్ష్మి, తారమ్మ, రాజమ్మ, రాధా, రజిత, భాగ్య, వసంత, విజయలక్ష్మి, పద్మ, సావిత్రి, అరుణ, సర్వజన తదితరులు పాల్గొన్నారు.

# వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలో అవగహన

## ఎన్ డి ఆర్ ఎఫ్ టీం శిక్షణ నిర్వహించారు



**కూనవరం మండలం (ఆకాంక్ష న్యూస్) ప్రతినిధి జులై 09ం**జిల్లా కలెక్టరు మరియు ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారి ఆదేశాలతో చింతూరు డివిజన్ లో గోదావరి – శబరి వరదలలో భాగంగా ఈ రోజు ఎన్ డి ఆర్ ఎఫ్ టీం తో వీ ఆర్ పురం మండలంలో చింతరేగు పల్లి గ్రామంలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగినది. ఈ డ్రిల్ ద్వారా వరదల సమయంలో ఏ విధముగా అప్రమత్తంగా ఉండాలో ప్రజలకు అవగాహన ఎన్ డి ఆర్ ఎఫ్ టీం వారు కల్పించడం జరిగినది. తదుపరి చింతూరు నందు అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు పి జగన్నాథ రావు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు అంబేద్కరు తో శబరి బ్రిడ్జి కూనవరం మరియు చింతూరు శబరి బ్రిడ్జి పరిశీలించారు. తదుపరి చింతూరు బ్రిడ్జి నందు ఎన్ డి ఆర్ ఎఫ్ టీంకి కొన్ని సూచనలూ అందించారు. వీ ఆర్ పురం మండలంలోని రేఖాపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక పునరావాస కేంద్రాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టరు మరియు అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు పరిశీలించడం జరిగింది.అదే విధంగా ఎన్ డి ఆర్ ఎఫ్ టీం వారు చింతూరు డివిజన్ లో ప్రతి మండలంలో కొన్ని గ్రామాలలో ఈ విపత్కర పరిస్థితి లలో ఏవిధముగా ఉండాలో ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరుగుతుంది. ఐటిడిఏ చింతూరు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయటం జరిగినది. అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్ కు సంప్రదించ వలసిన నెంబర్స్ 8121729228, 9490026397. ఈ కంట్రోల్ రూమ్ నెంబర్ 24/7 అందుబాటులో ఉంటాయని ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో చింతూరు డివిజన్ పరిధిలో ఉన్న ప్రజలు అందరు కూడా అప్రమత్తం ఉండాలని వరదల కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు మీడియా గ్రూపుల్లో అందించడం జరుగుతుంది అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు చెప్పినారు. ప్రస్తుతం భద్రాచలం గోదావరి నది నందు సాయత్రం 5 గంటలకు 24.10 ఫీట్స్ ఉన్నది మరియు భద్రాచలం గోదావరి మరియు శబరి నందు ఈ రోజు అర్ధ రాత్రి ఒక్క రెండు ఫీట్స్ పెరిగి అర్ధరాత్రి తరువాత నుండి తగ్గుముఖం పడుతుంది అని సిడబల్ యూ సి వారు తెలిపినారు. కాళేశ్వరం నందు వరద తీవ్రత ఉన్నందు వలన తదుపరి 36 గంటల తర్వాత గోదావరి నీటి మట్టం పెరిగే అవకాశం కలదు అని సిడబ్ల్యుసి వారి తెలిపినారు.ఇప్పటికే వరదకు సంబంధించిన పనులు మొదలూ పెట్టినట్టు అలాగే వరదకు సంబంధించిన పనులు గురించి సదరు శాఖ వారికి ఆదేశాలు జారీ చేయటం జరిగినది అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు చెప్పినారు. రిలీఫ్ సెంటర్స్ ఏర్పాట్లు, వాటిలో ఉండవలసిన కనీస సౌకర్యాలు, అడ్వాన్స్ స్టాక్ బియ్యంను స్టాక్స్ పాయింట్ లో ఏర్పాటు, అన్ని పి హెచ్ సి %డ% సబ్ సెంటర్ లో అత్యవసరం సమయంలో ఉండవలసిన మందులు మరియు అంబులెన్స్, లురిలీఫ్ సెంటర్స్ లో ఇప్పటికే హ్యాండ్ బోర్స్ ఏర్పాటు, యుద్ధప్రాతిపదికన అయ్యే రోడ్లు, గ్రామాలలో విద్యుత్ సరఫరా, కంట్రీ బోట్స్ సదుపాయం వంటి అంశాల గురించి సమీక్షించడం జరుగుతుంది అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు పేర్కొన్నారు. ఐటిడిఏ చింతూరు డివిజన్ పరిధిలో సులువుగా పరిష్కారం అయ్యే సమస్యల కొరకు ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు వాట్సాప్ గవర్నెన్స్ త్వరలో తీసుకు రావటం జరుగుతుంది అని వాట్సప్ గవర్నెన్స్ కాంటాక్ట్ నెంబర్ ను త్వరలోనే విడుదల చేయటం జరుగుతుంది అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు చెప్పినారు.

# కొత్త లేబర్ కోడ్‌ల రద్దుకు దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆందోళన తీవ్రతరం




**అల్లూరి జిల్లా, (ఆకాంక్ష న్యూస్) న్యూస్ ప్రతినిధి జీకే. వీధి, జులై 9:** అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండల పరిధిలో సి ఐ టి యు కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, అంగన్‌వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు తమ ఆందోళనను ఉధృతం చేశారు. ఈ నాలుగు కొత్త లేబర్ కోడ్‌లు కనీస వేతనం, సామాజిక భద్రత, పారిశ్రామిక సంబంధాలు, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన కార్మిక సంక్షేమ చట్టాలను సవరించాయి. అయితే, ఈ కోడ్‌లు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని, వారి హక్కులను కాలరాస్తున్నాయని కార్మిక సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి.కార్మిక సంఘాలు చేస్తున్న ప్రధాన డిమాండ్లు ఇవి.కనీస వేతనం నెలకు రూ. 26,000 ఉండాలి. కార్మికులకు న్యాయమైన సామాజిక భద్రత కల్పించాలి.కార్మిక సంఘాల హక్కులను గౌరవించాలి. దేశీయ, విదేశీ పెట్టుబడుల కోసం కార్మికుల హక్కులను తాకట్టు పెట్టకూడదు.కొత్త లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి.కొత్త లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు కనీస వేతనం, సామాజిక భద్రత, పని గంటలు, సెలవులు, వేతనంతో కూడిన సెలవులు, బోనస్, పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు తగ్గిపోతాయని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా, ఈ చట్టాలు కేవలం 10 మందికి పైగా కార్మికులు ఉన్న సంస్థలకే వర్తిస్తాయని, తక్కువ మంది కార్మికులు ఉన్న సంస్థల్లోని కార్మికులు అభద్రతకు గురవుతారని తెలుస్తోంది.కాంట్రాక్టు కార్మికులకు శాశ్వత ఉద్యోగులతో సమానంగా వేతనం ఉండాలనే నిబంధనను కూడా కొత్త కోడ్‌లు తొలగించాయి. ఇది కంపెనీలకు కార్మికులను తొలగించడాన్ని సులభతరం చేస్తుందని, సమ్మె చేసే హక్కును పరిమితం చేస్తుందని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి.కార్మిక సంఘాలు ఇప్పటికే 22 సమ్మెలను చేశాయి. కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోవడం లేదని, కార్మిక వ్యతిరేక విధానాలను మొండిగా అమలు చేస్తోందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, దేశవ్యాప్తంగా నేడు, జులై 9న నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు, మండల కార్యదర్శిలు,అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను బలంగా తెలియజేయాలని కోరారు.

# ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు మెగా పేరెంట్స్ మీటింగ్ అవసరమా

## తక్షణమే అన్ని పాఠశాలలకు పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించాలని గిరిజన విద్యార్థి సంఘం (జీ ఎస్ యూ) డిమాండ్.



**అల్లూరి జిల్లా / (ఆకాంక్ష న్యూస్) జూలై 09 :** అల్లూరి సీతారామరాజు జిల్లా లోని ఏజెన్సీ 11 మండలాల పరిధి అన్ని పాఠశాలలు పునఃప్రారంభం అయ్యి నేటికి సుమారుగా నెల రోజుల కావస్తున ఇప్పటికీ పూర్తి స్థాయిలో మారుమూల పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బుధవారం విలేకరులతో తెలుపుతూ గిరిజన విద్యార్థి సంఘం (జీ ఎస్ యూ),ప్రధాన కార్యదర్శి బూడిదే మాధవరావు మండిపడ్డారు, అంతేకాదు మా ఆదివాసి విద్యార్థుల ప్రాణాల మీద కానీ, చదువులు మీద కానీ ఏ ప్రభుత్వానికి ఎటువంటి శిత్తశుద్ధి లేదని తెలిపారు, అనేక మారుమూల గ్రామాలలో ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించడం గానీ, సర్దుబాటు గానీ చేయకుండా మెగా పేరెంట్స్ మీటింగ్ లను నిర్వహించడం దేనికి సంకేతం? అని ప్రశ్నిస్తున్నామన్నారు. గత నెల ఇదే విషయం పై పెదబయలు మండలం లోని కొన్ని ఎంపీపీ, ఆశ్రమ పాఠశాలలు మరియు జీ పి ఎస్ పాఠశాలలను గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సందర్శించి, టీచర్స్ లేని కొరత తెలుసుకుని సంబంధిత అధికారులకు, మండల ఎంఇఓ, మరియు పత్రిక ప్రకటన ద్వారా అధికారులకు తెలియజేసిన నిమ్మకు నిరేతనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ఈ విషయం పై త్వరలోనే కలెక్టర్, ఐటిడిఎ పీఓ వద్ద నిరసన తెలియజేసే కార్యక్రమం చేపడతామని అన్నారు, అధికారులు మండల పరిధి పాఠశాలలను పట్టించుకుని మారుమూల గ్రామాల్లో ఉన్న ఎంపీపీ మరియు జీపీఎస్ వంటి స్కూల్స్ ను పట్టించుకోవట్లేదని మండిపడ్డారు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి గారు, మరియు జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) వారు కూడా పూర్తి స్థాయిలో ప్రతి పాఠశాలలను స్వయంగా సందర్శించి, ఆదివాసి విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యని అందించడానికి, చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. గత నెలలో విచారణ చేయగా ఒక్క పెదబయలు మండలం లోని 29 ఉపాధ్యాయులు కొరత అని తెలియజేశారు, మరి మిగతా అన్ని మండలాలు లో ఇదే పరిస్థితి కూడా కనబడుతుందని తెలిపారు. వెంటనే ఉపాధ్యాయులు కొరత ఉన్న పాఠశాలలకు పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించి, విద్యార్థులకు బంగారు భవిష్యతు పై మరో అడుగు వేసే విధంగా మరియు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆవేదనను అర్థం చేసుకోవాలని, ఐటిడిఎ పీఓ, జిల్లా కలెక్టర్ గారికి ఈ సందర్భంగా తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మణుగూరు బాబుజి ( అల్లూరి జిల్లా డివిజన్ అధ్యక్షులు), కీరసానీ కిషోర్ ( జిల్లా అధ్యక్షులు) బోయిని అనిల్ ( పెదబయలు మండల అధ్యక్షులు) తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల కొరకు చేతి పంపుల ఏర్పాటు



**కూనవరం మండలం (ఆకాంక్ష న్యూస్) ప్రతినిధి జులై 09** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం చిన్నర్కూర్ పంచాయతీలో వరద బాధితుల కొరకు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఐటీడీఏ పి ఓ గారు ఫ్లడ్ రిలీఫ్ సెంటర్లలో వలసకు వెళ్లిన ప్రజలు తాగునీరు కోసం ఎవరు ఇబ్బంది పడకూడదని రెండు చేతి పంపులు ఏర్పాటు చేయటం జరిగింది కలెక్టర్ గారికి ఐటీడీఏ పిఓ గారికి చిన్నర్కూర్ సర్పంచ్ అభిరామ్ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ పాయం. రంగమ్మ, స్థానిక సర్పంచ్ సున్నం.అభిరామ్, ఆర్ డబుల్ యూ ఎస్ జేఈ భాను ప్రకాష్, పంచాయతీ సెక్రెటరీ రోజా, వీఆర్వో ధర్మరాజు, చిన్నర్కూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ సంచలన వ్యాఖ్యలు.. 'కేసీఆర్‌ను 1000 కొరడా దెబ్బలు కొట్టాలి'




**ఆకాంక్ష :** కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ సీమాంధ్ర నేతల కంటే వెయ్యి రెట్లు ఎక్కువ ద్రోహం చేశారని విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన నష్టంపై కేసీఆర్‌ను వెయ్యి కొరడా దెబ్బలు కొట్టాలంటూ ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. అంతేకాకుండా, గోదావరి నీళ్లు కూడా రాయలసీమకు తరలించుకోండని జగన్?కు కేసీఆర్ సలహా ఇచ్చారని ఆరోపించారు. పూర్తి వివరాలు మీ కోసం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత రాష్ట్రంలో అధికార, విపక్ష పార్టీల మధ్య కృష్ణ జలాలకు సంబంధించిన వివాదం నడుస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా బుధవారం నాడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజా భవన్?లో కృష్ణా, గోదావరి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. అలానే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వివరాలు.. తెలంగాణ నీటి హక్కుల విషయంలో ఎవరికీ తలొగ్గేది లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడతానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ సీమాంధ్ర నేతల కంటే వెయ్యి రెట్లు ఎక్కువ ద్రోహం చేశారని విమర్శించారు. అసెంబ్లీలో చర్చకు రమ్మంటే కేటీఆర్ పబ్లిక్ గా సవాల్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి కృష్ణా, గోదావరి జలల నీటి హక్కులను ఎవరికీ తాకట్టు పెట్టమని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ఎంతటి వారొచ్చినా ఎదురించి నిలబడతానని ఆయన పేర్కొన్నారు. దేవుడే అడ్డు వచ్చినా ప్రజల పక్షాన నిలబడతానని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులను కాపాడే విధంగా తమ ప్రభుత్వం విధానాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ తెలంగాణకు తీరని ద్రోహం చేశారని రేవంత్ రెడ్డి విమర్శించారు. సీమాంధ్ర నేతలు చేసిన దానికంటే వెయ్యి రెట్లు ఎక్కువ ద్రోహం కేసీఆర్ చేశారని మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ చేసిన నేరానికి వెయ్యి కొరడా దెబ్బలు కొట్టాలంటూ సీఎం రేవంత్ ఘాటూ వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రోళ్లకు పాలెగాడిలా కేసీఆర్ మారరా అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంపై చర్చిద్దామంటే కేసీఆర్ సభకు రావడం లేదని ఆయన విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని కేసీఆర్ సంతకం చేశారని రేవంత్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా, గోదావరి నీళ్లు కూడా రాయలసీమకు తరలించుకోండని జగన్?కు కేసీఆర్ సలహా ఇచ్చారని ఆయన అన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ ప్రకటించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలో కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

# రాష్ట్రంలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ గ్రీన్ సిగ్నల్



**తెలంగాణ :** తెలంగాణలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలోని 4090 ఎంబీబీఎస్ సీట్లు యథావిధిగా కొనసాగనున్నాయి. ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఎన్ఎంసీ ప్రశంసించింది. ప్రమోషన్ల ద్వారా అధ్యాపకుల కొరతను తీర్చడంతో పాటు, బెడ్ల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. త్వరలోనే సమస్యలను పరిష్కరించుకోవాలని ఎన్ఎంసీ సూచించింది. అదేవిధంగా ఎంబీబీఎస్ కౌన్సిలింగ్ ప్రక్రియను కూడా ప్రారంభించేందుకు కాళోజి హెల్త్ యూనివర్సిటీ సిద్ధమవుతోంది. తెలంగాణ రాష్ట్రంలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అదేవిధంగా రాష్ట్రంలోని 4090 ఎంబీబీఎస్ సీట్లను యథావిధిగా కొనసాగిస్తున్నారు. ఒక్క కాలేజీకి కూడా మెడికల్ కమిషన్ జరిమానా విధించకపోవడం విశేషం. ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా ఎన్ఎంసీ ప్రశంసించింది. ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం పెద్ద సంఖ్యలో ప్రమోషన్లు ఇవ్వడమే కాకుండా, 44 మంది సీనియర్ ప్రొఫెసర్లకు, అడిషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా ప్రమోషన్లు కల్పించి వారందర్నీ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రిన్సిపల్, టీచిగ్ హాస్పిటల్స్‌కు సూపరింటెండెంట్లుగా ఎన్ఎంసీ నియమించింది. అదేవిధంగా అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న 278 మందికి ప్రొఫెసర్లుగా పదోన్నతలు కల్పించింది. ఈ ప్రమోషన్లతో అన్ని కాలేజీల్లో ప్రొఫెసర్ల కొరత, డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీల సమస్య తీరనుంది. అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న సుమారు 231 మంది అసోసియేట్ ప్రొఫెసర్లుగా ప్రమోషన్లు ఇచ్చేందుకు ఆరోగ్యశాఖ ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, అడిషనల్ డీఎంఈ వంటి పోస్టులను నేరుగా రిక్రూట్ చేసుకునే అవకాశం లేకపోవడంతో, ప్రమోషన్ల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేస్తుంది. 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను నేరుగా భర్తీ చేసేందుకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇవిగాక సుమారు మరో 714 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ అంశాలన్నీ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఎన్ఎంసీకి వివరించారు. దీంతో ఎన్ఎంసీ సంతృప్తి వ్యక్తం చేసింది. కొన్ని టీచింగ్ హాస్పిటళ్లలో బెడ్ల సంఖ్య తక్కువగా ఉందని ఎన్ఎంసీ లేవనెత్తింది. ఈ నేపథ్యంలో 21 టీచింగ్ హాస్పిటల్స్‌లో కలిపి సుమారు 6 వేలకుపైగా బెడ్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రతి కాలేజీ పర్యవేక్షణకు మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలు అన్ని కాలేజీల్లో పర్యటించి, కాలేజీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. రాష్ట్రంలో 2022 నుంచి 2024 మధ్యలో ఒకేసారి 25 కాలేజీలు ఏర్పాటైన తీరును ఎన్ఎంసీకి అధికారులు వివరించారు. అన్ని కాలేజీలు, వాటి అనుబంధ టీచింగ్ హాస్పిటళ్లకు భవనాలను నిర్మిస్తున్న విషయాన్ని ఎన్ఎంసీ తెలియజేశారు. భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఎన్ఎంసీ, అన్ని పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసుకుని.. విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించింది. నాలుగు నెలల్లో పూర్తిస్థాయిలో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని ఎన్ఎంసీ సూచించింది. మరోవైపు ఎంబీబీఎస్ కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించేందుకు కాళోజి హెల్త్ యూనివర్సిటీ సిద్ధమవుతోంది.

# భారత్ బంద్‌తో ఒక్క రోజులో సింగరేణికి రూ.76 కోట్ల నష్టం.. ఎలా అంటే?

**ఆకాంక్ష :** కేంద్రం కొత్త కార్మిక చట్టాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మెకు దిగాయి. ఈ బంద్‌కు సింగరేణి కార్మికులు మద్దతు తెలపడంతో గనుల్లో పనులు నిలిచిపోయాయి, సంస్థకు రూ.76 కోట్ల నష్టం వాటిల్లింది. పలు రాష్ట్రాల్లో ప్రజా రవాణా స్తంభించింది. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్నామని, ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా ఉండాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. పలు చోట్ల పోలీసులు భారీగా మోహరించారు. కేంద్రం తీసుకొచ్చిన కొత్త కార్మిక చట్టాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె చేస్తున్నారు. కర్షక, కార్మిక సంఘాలు చేపట్టిన భారత్ బంద్‌కు తెలంగాణలోని సింగరేణి కార్మికులు మద్దతు తెలిపాయి. బెల్లంపల్లి, మందమర్రిలో సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో గనుల్లో పనులు నిలిచిపోయాయి. కేకే-5 గని దగ్గర ఐకే సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమ్మె వల్ల సంస్థకు ఒక్క రోజే రూ.76 కోట్ల నష్టం వచ్చింది. కార్మికులు స్వచ్ఛందంగా విధులను బహిష్కరించారు. దీంతో గనులన్నీ వెలవెలబోయాయి. అటు, హైదరాబాద్ నగరంలోనూ బంద్ ప్రభావం అంతంతమాత్రంగానే ఉంది. మరోవైపు, భారత్ బంద్‌తో పలు రాష్ట్రాల్లో ప్రజా రవాణా స్తంభించింది. రాజధాని ఢిల్లీలో డిటీసీ బస్సులు, మెట్రోపై ప్రభావం లేనప్పటికీ, ప్రైవేట్ రవాణా నిలిచిపోయింది. మహారాష్ట్రలో బంద్ కారణంగా బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. తమిళనాడులో ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు బంద్‌కు మద్దతుగా సమ్మెలో పాల్గొన్నారు. కేరళ, పశ్చిమబెంగాల్, ఒడిశాలో బంద్‌కు భారీ స్పందన వచ్చింది. స్కూళ్లు, కళాశాలలు మూతపడ్డాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ బస్సులపై ప్రభావం తక్కువగా ఉన్నా, కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయి. "ఈ బంద్ ద్వారా మేము కార్మికుల హక్కుల మీద ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసన




తెలుపుతున్నాం. ప్రభుత్వంతో చర్చలకు మేము సిద్ధంగా ఉన్నా, ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిబంధనలు తీసుకురావడాన్ని మేము సహించలేం" అని ఏఐటీయూసీ నేత ఉమేశ్ అన్నారు. కాగా, పలు రాష్ట్రాల్లో నిరసనలు అడ్డుకోడానికి భారీ పోలీస్ బలగాలను మోహరించారు. ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, కోల్‌కతా వంటి మెట్రో నగరాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేశారు. పలు రాష్ట్రాల్లో బస్సులను హెల్మెట్లు పెట్టుకుని డ్రైవర్లు నడిపిన దృశ్యాలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. బెంగాల్‌లో బంద్ ప్రభావం తీవ్రంగా ఉంది. ఎక్కడిక్కడ దుకాణాలు, మాల్స్ మూతబడ్డాయి. రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. వాహనాలను అడ్డుకోడానికి ప్రయత్నించిన నిరసనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సిన వరకు పరిస్థితి వెళ్లింది.

# పాశమైలారం ఘటన.. ఆ 8 మంది కాలి బూడిదయ్యుంటారు!



**ఆకాంక్ష :** సంగారెడ్డి జిల్లాలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో కనిపించకుండా పోయిన ఎనిమిది మంది బూడిదయ్యుంటారని అధికారులు భావిస్తున్నారు. వారి ఆచూకీ కోసం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. కుటుంబ సభ్యులకు అంత్యక్రియలు చేసుకోవాలని సూచించారు. తక్షణ సాయం కింద రూ.15 లక్షల చెక్కులు అందజేసిన అధికారులు. జూన్ 30న జరిగిన ఈ పేలుడులో 44 మంది మృతి చెందారు. ప్రభుత్వం, కంపెనీ యాజమాన్యం పరిహారం ప్రకటించాయి. సహాయక చర్యలు పూర్తయ్యేందుకు సమయం పడుతుందని కార్మికులను స్వస్థలాలకు వెళ్లాలంటూ సూచించారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమ ఘటనలో ఎనిమిది మంది ఆచూకీ ఇప్పటి వరకూ దొరకలేదు. అయితే ఆచూకీ లభించిన ఆ ఎనిమిది మంది కాలి బూడిదయ్యుంటారని అధికారులు ఓ అభిప్రాయానికి వచ్చారు. రాహుల్, వెంకటేశ్, శివాజీ, విజయ్, జస్టిన్, అఖిలేష్, ఇర్ఫాన్, రవి ప్రమాద సమయంలోనే కాలి బూడిదయ్యుంటారని చెబుతున్నారు. ఇప్పటికే కనిపించని ఎనిమిది మంది మృతదేహాల కోసం వందశాంపిల్స్ సేకరించినా డీఎన్ఏ మ్యాచ్ కాలేదని అధికారులు తెలిపారు. కుటుంబ సభ్యులు వారి అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని అధికారులు సూచించారు. ప్రమాదంలో ఆచూకీ లభించని 8 మంది కార్మికుల కుటుంబాలకు తక్షణ పరిహారం ప్రకటించారు. ఒక్కొక్కరికి తక్షణ సహాయం కింద రూ. 15 లక్షల చెక్కులను అధికారులు పంపిణీ చేశారు. 8 మంది ఆచూకి సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే చెబుతామన్న, అప్పటి వరకు బాధిత కుటుంబాలు స్వస్థలాలకు వెళ్లాల్సిందిగా అధికారులు విజ్ఞప్తి చేశారు. పాశమైలారం సిగాచి పరిశ్రమలో జూన్ 30న భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో 44 మృతదేహాలు గుర్తించిన సంగతి తెలిసిందే. మృతిచెందిన ఒక్కొక్కరికి కంపెనీ యాజమాన్యం రూ. కోటి పరిహారం ప్రకటించింది. గాయపడిన వారికి రూ.10 లక్షల సాయం చేస్తామని చెప్పింది. ఈ ప్రమాద ఘటనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకుంది. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం సభ్యులు కూడా ఘటనా స్థలాన్ని జూలై 8న పరిశీలించారు. ఫ్యాక్టరీలో రెస్క్యూ చర్యలు ముగిసి తిరిగి యథాస్థితికి రావడానికి కనీసం మూడు నెలల సమయం అయినా పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతానికి కంపెనీలో పనిచేసే ఉద్యోగులను వారి వారి స్వస్థలాలకు వెళ్లాలని మేనేజ్‌మెంట్‌తో పాటు సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కూడా తెలిపారు. కనిపించని ఆ ఎనిమిది మంది కార్మికుల కుటుంబ సభ్యులు కూడా వెళ్లిపోవాలని అధికారులు సూచించారు.

# 62 ఏళ్ల వయసులో ICET లో 178వ ర్యాంకు.. విషాదాన్ని జయించి విజేతగా నిలిచి, ఎందరికో స్ఫూర్తి




**ఆకాంక్ష :** కష్టాలు అందరికీ వస్తాయి. కానీ కొందరు మాత్రమే వాటిని తట్టుకొని నిలబడగలుగుతారు. ఆ కష్టాలు, బాధల నుంచే జీవిత పాఠాలను నేర్చుకుంటారు. తమను తాము నిరూపించుకునే కొత్త దారులను వెతుక్కుంటారు. ఆదిలాబాద్‌కు చెందిన 62 ఏళ్ల రావుల సూర్యనారాయణ కూడా అంతే. వరుస విషాదాలు జీవితాన్ని ప్రశ్నార్థకం చేసినా.. ఏనాడు చలించలేదు. బాధ నుంచి బయటపడేందుకు, నలుగురికి స్ఫూర్తిగా నిలిచేందుకు కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. విషాదాన్ని జయించి విజేతగా నిలిచారు. ఆయన విజయ ప్రయాణం మీకోసం.. జీవితం ఎన్నో ఒడిదుడుకులను, ఊహించని విషాదాలను తీసుకురావచ్చు. ఆ బాధల నుంచి బయటపడి తమను తాము నిరూపించుకోవడమే గొప్ప వ్యక్తుల లక్షణం. అలాంటి వారు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుంటారు. ఆ కోవకు చెందినవారే ఆదిలాబాద్ పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన రావుల సూర్యనారాయణ. గుండెను పిండేసే విషాదాలను ఎదుర్కొని 62 ఏళ్ల వయసులో %×జజు% పరీక్షలో 178వ ర్యాంకు సాధించి ఆయన యువతరానికి ఆదర్శంగా నిలిచారు. రావుల సూర్యనారాయణది మధ్య తరగతి కుటుంబం. భార్య సునీత, ఇద్దరు కుమారులతో సాఫీగా సాగిపోతున్న జీవితం. ఆయన ఎల్ఐసీలో సహాయ పాలనాధికారిగా, భార్య గవర్నమెంట్ టీచర్‌గా, పెద్ద కుమారుడు శశాంక్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా, చిన్న కుమారుడు శరణ్ ఎంబీబీఎస్ చదవుతూ హాయిగా సుఖంగా జీవిస్తున్నారు. ఎలాంటి ఆర్థిక కష్టాలు లేకపోవటంతో 2020లో సూర్యనారాయణ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందాడు. అయితే విధి వక్రించి ఆ కొద్దికాలానికే వారి జీవితంలో చీకట్లు కమ్ముకున్నాయి. ఎంబీబీఎస్ చదువుతున్న చిన్న కుమారుడు శరణ్ అనారోగ్యంతో అకాల మరణం చెందాడు. ఈ దుఃఖం నుండి తేరుకోకముందే.. కరోనా మహమ్మారి వారి కుటుంబాన్ని కబళించింది. ఆయన భార్య సునీతను బలి తీసుకుంది. ఈ వరుస విషాదాలు సూర్యనారాయణను తీవ్ర కుంగుబాటుకు గురిచేశాయి. ఆ బాధ నుండి తేరుకునేందుకుమహారాష్ట్ర పర్భణీలో విధులు నిర్వహిస్తున్న పెద్ద కుమారుడి వద్దకు వెళ్లారు. అదే సమయంలో ఎగ్జామ్స్ సరిగా రాయలేకపోయామని విద్యార్థులు, పోటీ పరీక్షల్లో విఫలమయ్యామని నిరుద్యోగ యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్న వార్తలు సూర్యనారాయణను తీవ్రంగా కలచివేశాయి. ఎందరో జీవితాలకు భద్రత కల్పిస్తున్న ఎల్ఐసీ సంస్థలో ఉద్యోగం చేసిన తాను.. భావితరానికి ప్రాణాల విలువను, ఓటమిని తట్టుకునే శక్తిని తెలియజెప్పాలని బలంగా నిర్ణయించుకున్నారు. వయసు పరిమితి లేని ఐసెట్ పరీక్ష రాయడానికి పుస్తకాలను ముందేసుకున్నారు. ఆయన పట్టుదల, కృషికి ఫలితం దక్కింది. కిందటేడాది (2024) తొలి ప్రయత్నంలోనే 1,828 ర్యాంకు తెచ్చుకున్నారు మరో ప్రయత్నంగా ఈసారి పరీక్షలు రాయగా.. 178 ర్యాంకుతో సత్తా చాటారు. చిన్న పరాజయం ఎదురైతే తనువు చాలిస్తున్న పిల్లలను చూస్తుంటే తన మనసు తల్లడిల్లుతోందని సూర్యనారాయణ వాపోయారు. అలాంటి వారిలో ఒక్కరైనా తనను స్ఫూర్తిగా తీసుకుంటారేమోననే ఆశతోనే ఐసెట్ పరీక్షలు రాసినట్లు చెప్పారు. ఈ పరీక్షలకు తాను మూడు నెలలపాటు సన్నద్ధమయ్యానని.. రోజూ 3-4 గంటలు యూట్యూబ్ సాయంతో పాత ప్రశ్నపత్రాలను ప్రాక్టీస్ చేసినట్లు చెప్పారు. ఇలా సూర్యనారాయణ విషాదాలను జయించి విజేతగా నిలిచారు. పోటీ ప్రపంచంలో ఒత్తిడితో నిరాశకు లోనవుతున్న యువతకు గొప్ప సందేశం ఇచ్చారు. ఓటమి తాత్కాలికమనేనని.. అది విజయానికి ఒక మెట్టు లాంటిందని ఆయన నిరూపించి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు.